నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

హామీలు అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం



నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసగించిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన నిరసనలో హాజరై నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. రైతు భరోసా, రుణమాఫీ, బోనస్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని కారణాలు చెబుతూ దాటవేసే ధోరణిని అవలంభిస్తుందన్నారు. త్వరలో రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజల నుంచి తిరుగుబాటు ఎదురుకోకతప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రైతులు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈనాలుగు పథకాలపై నియోజకవర్గంలో రూ.158 కోట్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధ్యత వహించాలన్నారు. 16 వేల మందిపైగా అర్హులకు ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12వేలు చెల్లించాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ.60 కోట్లను ఖర్చు పెట్టాలన్నారు. ఇవేమి ఇవ్వకుండా ఎన్నికల్లో తిరిగితే ప్రజలచే తిరుగుబాటును ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వం ఏడాదిలోనే ప్రజల విశ్వాసం కోల్పోలేదని కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. నియోజకవర్గంలో 179 గ్రామాలలో రైతులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసనలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, బండి రమేష్, టీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పార్టీ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, రావుల సతీష్, దేవోజు సదానందం, నాయిని వేణుచంద్, చుక్క అనిల్, మంద ప్రసాద్, దొమ్మటి సంతోష్, హేమంత్ నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

● గురిజాలలో బీఆర్ఎస్ నిరసనలు

రుణ మాఫీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అమలు చేయడంలో ప్రభుత్వ మోసగిస్తుందని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. మండలంలోని గురిజాల గ్రామంలో నిర్వహించిన నిరసనలలో బీఆర్ఎస్ నాయకులు కోమండ్ల గోపాల్ రెడ్డి, మోటూరి రవి, నర్సింగరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ సర్కార్‌పై మెరుపు నిరసన

● స్వగ్రామంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతన్నలది భరోసా లేని బతకైందని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులను నిలదీసి బుద్ధి చెప్పాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ప్రతి సుదర్శన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మండలంలోని ముచ్చింపుల, రుద్రగూడెం, గుండ్లపాడు, ఇతర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం గ్రామాలలోని రైతులతో, ఎడ్ల బండ్లు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ పాలనలో రైతన్నలది భరోసా లేని బతుకు అయిందని, బోనస్ హామీ బోగస్ అని తేలిందని నియోజకవర్గంలో రైతులకు బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన పైలెట్ ప్రాజెక్టు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని, నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏకకాలంలో సర్కార్ అసమర్థతను నిలదీసేందుకు కదం తొక్కిన 179 గ్రామపంచాయతీలో రైతులు, రైతుకూలీలు రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కార్ పై మెరుపు నిరసన తెలిపిన రైతులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయి లేదంటే దిగిపో అంటూ గర్జించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీను, సట్ల శ్రీనివాస్, రాంబాబు, జన్ను జయరావు, గుండాల శ్రీశైలం, సామల లక్ష్మీనారాయణ, దేవేందర్ రైతులు ఉడుత బుజ్జన్న, రాజన్న, పిండి అవి, ఉడత వీరన్న ఇతర రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రుతండాకు చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా శ్రీరాములు తల్లి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబంతో పాటు వర్ధన్నపేట పట్టణ పరిధిలోని మూడవ, నాలుగవ వార్డులలో మృతి చెందిన కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు భవాని కుంట తండా లో కాంగ్రెస్ కార్యకర్త నూనావత్ దీప్లనాయక్ అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు 3వ వార్డుకి చెందిన ల్యాదల్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, రవి, శ్రీకాంత్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ



నవతెలంగాణ-సంగెం

ఇంటి నిర్మాణం అనుమతుల కోసం ఓ వ్యక్తి నుండి రూ.పదివేలు రూపాయల లంచం తీసుకుంటుండగా మండల పంచాయతీరాజ్ ఏఈ రమేష్, తన ప్రైవేట్ అసిస్టెంట్ సారయ్య లను ఏసీబీ అధికారులు వలవేసి పట్టుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ఏఈ రమేష్‌ను పర్మిషన్ కోసం సంప్రదించగా, ఇంటినిర్మాణ అనుమతి కోసం రూ.80వేల డబ్బులు డిమాండ్ చేశాడని, బాధితుడు దిక్కుతోచని స్థితిలో ఏసీబీ అధికారులను సంప్రదించాడు. స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఏఈ రమేష్ ఎలాగైనా వలవేసి పట్టుకోవాలని హను మకొండలోని ఏఈ ప్రయివేట్ ఆఫీస్‌లో రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతనితోపాటు అసిస్టెంట్ గా పనిచేస్తున్న సారయ్యను ఏసీబీ అధికారులు పట్టుకొని జడ్జి ముందు ప్రవేశపెట్టారు. మండలంలో ఇంకా ఏసీబీ దాడులు చాలా జరగాలని అవినీతి తిమింగలాలను పట్టుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



గ్రేటర్ వరంగల్‌లో...

డంపింగ్ యార్డు గోడవ

- ◆ మడికొండ వాసుల ఆందోళన
- ◆ రిసైక్లింగ్ చేయని అధికారులు
- ◆ చాలీచాలని సిబ్బంది
- ◆ ప్రయివేటు సిబ్బందితోనే పారిశుద్ధ్యం
- ◆ నియామకాలేవి ?
- ◆ వాహనాలకు మరమ్మత్తులు కరువు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మడికొండ డంపింగ్ యార్డును ఎత్తేయ్యాలని ఆ ప్రాంత వాసులు గత పదేండ్లుగా పోరాటం చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతిరోజు 400 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. ఈ చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేస్తామని మడికొండలో డంపింగ్‌యార్డును 34 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. ఈచెత్తను రీసైక్లింగ్ చేస్తామని చెప్పి డంపింగ్‌యార్డును ఏర్పాటు చేసినా, నేటికీ రీసైక్లింగ్ చేయకపోవడంతో పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదర్కొంటున్నారు. గత పదేండ్లుగా ఈచెత్తతో మడికొండ, రాంపూర్‌వాసులు తీవ్ర అనారోగ్యంపాలవుతున్న దుస్థితి వుంది. డంపింగ్‌యార్డుకు చెందిన భూమి మడికొండ రెవన్యూ గ్రామం పరిధిలోనిది కాగా, ఈయార్డు రాంపూర్ గ్రామానికి సమీపంలో ఉంటుంది. చెత్తను రీసైక్లింగ్ చేయకపోవడంతో అగ్గికి ఆచెత్త ఆహుతై దట్టమైన పొగలు, దుర్వాసనతో మడికొండ, రాంపూర్ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇదిలావుండగా పక్కనే వున్న ఇండస్ట్రియల్ ఏరియాలో టెక్స్‌టైల్స్ పార్క్‌లో వందలాది పవర్‌ల్యూమ్స్ యూనిట్లున్నాయి. ఈచెత్త బూడిద పడడంతో ల్యూమ్స్‌పై తయారవుతున్న బట్టపై పడడంతో నాణ్యత కొరవడుతుందని, పవర్‌ల్యూమ్స్‌లో పనిచేస్తున్న సిబ్బంది దుర్వాసనకు, పొగను తట్టుకోలేక అనారోగ్యం పాలవుతున్నారని. పవర్‌ల్యూమ్ యూనిట్ యాజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరంతా కూడా పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈడంపింగ్‌యార్డును ఇక్కడి నుండి ఎత్తేయ్యాలని వినతిపత్రాలు సమర్పించారు. పలుమార్లు వారంతా దఫలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈచెత్తను సేకరించడానికి సరిపోనూ సిబ్బంది కార్పొరేషన్‌లో లేకపోవడం గమనార్హం. నగరంలోని 2 లక్షల 55 వేల ఇండ్ల నుండి ప్రతిరోజూ చెత్తను సేకరిస్తున్నారు. ప్రస్తుతం నగరంలో 2,700 మంది పారిశుద్ధ్య సిబ్బంది వున్నారు. వీరిలో సుమారు 700 మంది సిబ్బంది మలేరియా విభాగం, రెవెన్యూ విభాగం, పర్యవేక్షణకు సంబంధించి తదితర విభాగాల్లో పనిచేస్తున్నారు. కేవలం 2,000 మంది మాత్రమే పారిశుద్ధ్య పనుల్లో వున్నారు. ఇందులో 160 మంది మాత్రమే ప్రభుత్వం నియమించగా, మరో 2,540 మంది ప్రైవేటు సిబ్బంది కావడం గమనార్హం.

ప్రభుత్వ నియామకాలేవీ..?

స్వచ్ఛ సర్వేక్షణ్ నియమ నిబంధనల ప్రకారం గ్రేటర్ వరంగల్‌లో ప్రతి 10 వేల మంది జనాభాకు 250 మంది పారిశుద్ధ్య సిబ్బంది అవసరం. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 8 లక్షలు కాగా, ఇప్పుడు నగర జనాభా 12 లక్షలకు పెరిగిందని అంచనా వేస్తున్నారు. ఈజనాభాకు అనుగుణంగా 3 వేల మంది పారిశుద్ధ్య సిబ్బంది అవసరం. ఇప్పటికీ ప్రైవేటు సిబ్బందితోనే పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తుండడం గమనార్హం. వీళ్ల కేవలం స్వీపర్లు, క్లీనర్లు మాత్రమే. ప్రస్తుతం వున్న 2,700 మంది పారిశుద్ధ్య సిబ్బందిలో కేవలం 2 వేల మంది మాత్రమే స్వీపర్లు, క్లీనర్లున్నారు. మిగిలిన 700 మంది సిబ్బంది ఇతర విభాగాల్లో పనిచేస్తుండడం గమనార్హం. ఇందులో 200 మంది జవాన్లుంటారు. పైపెచ్చు ట్రాన్స్‌పోర్టేషన్, డ్రైన్ క్లీనింగ్ సిబ్బంది చాలా అవసరముంది.

మరమ్మత్తులకు నోచుకొని వాహనాలు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయలను వెచ్చించి చెత్త సేకరణ నిమిత్తం కొనుగోలు చేసిన వాహనాలకు మరమ్మత్తులు కరువయ్యాయి. ప్రతిరోజు చెత్త సేకరించడానికి 507 వాహనాలను వినియోగిస్తున్నారు. ప్రతిరోజు సుమారు 30 వాహనాలు మరమ్మత్తులకు గురవుతున్నాయి. మరమ్మతులను చేయడానికి సరైన మెకానిక్‌లను నియమించుకోవడంలో బల్దియా అధికారుల నిర్లక్ష్యం వుంది. దీంతో వాహనాలు మెకానిక్ షెడ్‌లకే పరిమితమవుతున్నాయి. దీంతో చెత్త సేకరణలో ప్రతిష్టంభన నెలకొంటుంది. ఇప్పటికీ 28 ఆటోలు, 1 జెసిబి, 8 ట్రాక్టర్లు, 1 డోజర్ మరమ్మత్తులకు నోచుకోక షెడ్‌లోనే వుండిపోయాయి.

కొత్త చెత్త రావొద్దు.. ఆవాల రాధికారెడ్డి, 64వ డివిజన్ కార్పొరేటర్



మా గ్రామానికి కొత్త చెత్త రావొద్దు.. వున్న చెత్తను రీసైక్లింగ్ చేసి మడికొండ ప్రాంతంలో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే. మడికొండలో డంపింగ్ యార్డు పెట్టే సందర్భంలో ఎప్పటి చెత్త అప్పుడే రీసైక్లింగ్ చేస్తామని చెప్పినా, నేటికి రీసైక్లింగ్ చేయడం లేదు. దీంతో చెత్త గుట్టలుగా పేరుకుపోయి అగ్నికి ఆహుతి అవుతూ దట్టమైన పొగ, బూడిదతో మడికొండ ఆవాస ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఎన్నో ఏండ్లుగా మడికొండ వాసులు మడికొండలో డంపింగ్ యార్డును ఎత్తేయ్యాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తాజాగా జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లోనూ మడికొండ ప్రాంతానికి కొత్త చెత్తను తరలించవద్దని మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణిలకు వినతిపత్రాలు ఇచ్చాను.

రీసైక్లింగ్ చేయడంలో వైఫల్యం : ఎం.చుక్కయ్య, సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు



మడికొండ డంపింగ్‌యార్డులో ఎప్పటి చెత్తను అప్పుడే రీసైక్లింగ్ చేయకపోవడం వల్లే ఆడంపింగ్‌యార్డును ఎత్తేయ్యాలనే డిమాండ్ ప్రజలు చేస్తున్నారు. రీసైక్లింగ్ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. మడికొండ, రాంపూర్ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం కాపాడడానికి మడికొండ డంపింగ్‌యార్డుకు ప్రత్యామ్నాయంగా మరో డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయాలి. మడికొండలో పేరుకుపోయిన చెత్తను వెంటనే రీసైక్లింగ్ చేయడానికి పలు ప్లాంట్‌లను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

రెండు రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు.. డాక్టర్ రాజారెడ్డి, సీఎంహెచ్ఓ, గ్రేటర్ వరంగల్

మడికొండ డంపింగ్‌యార్డులో చెత్తను రీసైక్లింగ్ చేయడానికి రెండు ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని తాజాగా కౌన్సిల్‌లో తీర్మానం చేసినట్లు చెప్పారు. వాహనాల మరమ్మత్తులకు సంబంధించి సత్వరమే చర్యలు తీసుకుంటున్నాం. తడి, పొడి చెత్తను వేర్వేరు చేసేలా నగరవాసులకు అవగాహన కల్పిస్తున్నాం. 240 బయో కంపోస్ట్ యూనిట్లను పెడుతున్నాం.

పాతముగ్ధుంపురం ఎదురు చూపు..!

ఎమ్మెల్యే సారూ..తాము ఎటువైపో తేల్చండి..
ఏడాదిన్నర గడిచినా అమలుకు నోచుకోని గెజిట్ నోటిఫికేషన్
పంచాయతీ ఎన్నికలకు ముందే విలీనం చేయాలని డిమాండ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాతముగ్ధుంపురం గ్రామస్తులు చెన్నారావుపేట మండలంలో విలీనం కోసం ఎదురు చూస్తున్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోనే కలిసి ఉన్న పాతముగ్ధుంపురం పదేండ్లుగా నర్సంపేట మండలంలో కొనసాగుతుంది. అనేక అవాంతరాలను ఎదుర్కొన్న గ్రామస్తులు రోడ్డెక్కి పోరాడినారు. దీంతో కిందటి ప్రభుత్వం తిరిగి చెన్నారావుపేట మండలంలోనే పాతముగ్ధుంపురం గ్రామాన్ని విలీనం చేస్తున్నట్లు 2023 ఆగస్టు 11న నాటి ప్రభుత్వం ప్రిలిమరీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆచరణలో అమలుకు నోచుకోలేదు. వారం లేదా 15 రోజుల వ్యవధిలోనే తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉండగా ఈ ప్రక్రియ అక్కడే నిలిచిపోయింది. తాజా ప్రభుత్వంలోనైనా విలీనం అవుతుందని గ్రామస్తులు ఎదురు చూశారు. ఏడాదిన్నర గడిచినా ఈవిలీన నోటిఫికేషన్ అమలుకు నోచుకోలేదు. ఒక వైపు నర్సంపేట మున్సిపాలిటీలో ముగ్ధుంపురం రెవెన్యూ గ్రామం విలీనం.. మరోవైపు పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడం పాతముగ్ధుంపురం గ్రామం ఎటు వైపు ఉంటుందో అయోమయపరిస్థితి నెలకొన్నదని పాతముగ్ధుంపురం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధృవీకరణ పత్రాల జారీలో గజిబిజి..!

పదేండ్లుగా క్రితం నర్సంపేటలో విలీనం చేసినా ఆచరణలో పోలీస్‌స్టేషన్ చెన్నారావుపేట రెవెన్యూ, పంచాయతీరాజ్ నర్సంపేట మండలంలోనే పాత ముగ్ధుంపురం గ్రామం కొనసాగుతూ వచ్చింది. నాడు ఈ గ్రామంతో పాటు గురిజాల, గుంటూర్‌పల్లె, జీజీఆర్‌పల్లె నర్సంపేటలో విలీనమైనప్పటికీ ఇప్పటివరకు చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోనే కొనసాగుతున్నాయి. విలీన ప్రక్రియ సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల గ్రామస్తులు వివిధ అవసరాలకై ధృవీకరణ పత్రాల కోసం ఇంకా చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయం నుంచే తీసుకుంటున్నారు. కొందరు చెన్నారావుపేట, మరి కొందరు నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకుంటూ అనేక రకాలుగా నష్టపోతున్నారు. ఈధృవీకరణ పత్రాలు చెల్లుబాటు ప్రశ్నార్థకంగా మారింది. నాడు కొందరి అనాలోచిత నిర్ణయం వల్ల పదేండ్లుగా తాము అన్ని రంగాల్లో నష్టపోవాల్సి వచ్చిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పంచాయతీ ఎన్నికల ముందే విలీనం అయ్యేనా..!

గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడుతుంది. నిలిచిపోయిన విలీన గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియను వెంటనే అమలు చేయకపోతే పాతముగ్ధుంపురం గ్రామ పరిస్థితి ఎప్పటిలాగానే నర్సంపేటలోనే కొనసాగనుంది. ఇటీవల ముగ్ధుంపురం రెవెన్యూ గ్రామం కాస్తా నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం అయింది. 1054 జనాభా కలిగిన పాతముగ్ధుంపుం గ్రామాన్ని సుదూరంలోని గురిజాల ఎంపీటీసీ పరిధిలోకి కలిపివేశారు. ఇప్పటికీ ఈ రెండు గ్రామాల నడుమ సరిహద్దులను నిర్ణయం చేసి రెవెన్యూ నోటిఫై చేయలేదు. ఇంతకు ముందు నర్సంపేటలో విలీనం చేస్తున్న క్రమంలో నోటిఫై చేయకపోవడం వల్ల పాతముగ్ధుంపురం గ్రామం అనివార్యంగా కలిసిపోయింది. ఇప్పుడు కూడా ప్రక్రియ సక్రమంగా చేయకపోతే పాతముగ్ధుంపురం గ్రామం కూడా నర్సంపేట మున్సిపాలిటీలో కలిసిపోయే ప్రమాదం లేకపోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈగజిబిజీ వల్ల సాధారణ పరిపాలనలోనే కాదు, రాజకీయ సమీకరణల ఇబ్బందులు ఎదరుకానుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరువ చూపితే ఈరెండు గ్రామాల నడుమ పంచాయితీకి పరిష్కారం దొరకనుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. నిలిచిపోయిన తుది గెజిట్ నోటిఫికేషన్ అమలు చేసి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చెన్నారావుపేట మండలంలో విలీనమయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెన్నారావుపేట లోనే ఉండాలి... నాంపల్లి సంపత్, గ్రామస్తుడు



మా యొక్క పాత మగ్ధుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలం లోనే కొనసాగించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానాన్ని గురిజాల గ్రామంలో కాకుండా చెన్నారావుపేట గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేసి మా పాత మగ్ధుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట గ్రామంలో ఉంచాలి.

నర్సంపేట మండలంలో వద్దు... పోలపెల్లి రమేష్ గ్రామస్తుడు



మాపాత మగ్ధుంపురం గ్రామాన్ని 2014 ముందు ఉన్న చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించాలి. మాపాత మగ్ధుంపురం గ్రామానికి ఆనుకొని వున్న చెన్నారావుపేట మండలంలోనే వుంటే మా పిల్లలకు ఆదాయ సర్టిఫికెట్, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు తీసుకునేందుకు సులభతరం అవుతుంది.

ఆక్రమిత ప్రభుత్వ స్థలం సందర్శన

సర్వే చేసి చర్యలు చేపడుతాం:తహసిల్దార్
నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నర్సంపేట



పట్టణంలోని వరంగల్ రోడ్డులోని ఆక్రమిత ప్రభుత్వ స్థలాన్ని తహసీల్దార్ రాజేష్ సందర్శించారు. సోమవారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'యధేచ్ఛగా ప్రభుత్వ స్థలం కబ్జా' అనేక కథనంపై తహసిల్దార్ స్పందించారు. వరంగల్ రోడ్డులోని సర్వే నెంబర్ 702లో ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని తహసీల్దార్ పరిశీ లించారు. తక్షణమే ఇందకు సంబంధించి సర్వే నివేదికలు ఇవ్వాలని సర్వేయర్ శ్రీనివాస్‌కు సూచించారు. ఇట్టి స్థలంపై తగు ఆధారాలు ఉంటే సమర్పించాలని ఆక్రమదారులను ఆదేశించారు. నివే దికల ఆధారంగా ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

ఎంపీడీవోను కలిసిన పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-దామెర

దామెర ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గజ్జెల విమలను సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ హర్షం శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ శివశంకర్, ఉపాధ్యక్షులు మనోహర్, డివిజన్ అధ్యక్షులు వేణుమాధవ్, కార్యదర్శులు సందీప్, సిరివెన్నెల, రజిత, కవిత, పద్మ, సుకన్య, రామ్మూర్తి, మణిదీప్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్నారని సీపీకి పద్మశాలీల ఫిర్యాదు



నవతెలంగాణ-కమలాపూర్

ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను కొంతమంది కబ్జా చేసి మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మీరే న్యాయం చేయాలని కోరుతూ సీపీ కార్యాలయంలో వరంగల్ పోలీసు కమిషనర్ ను కలిసి కమలాపూర్ బీసీకాలనీ పద్మశాలీలు సోమవారం వినతిపత్రం అందించారు. బీసీకాలనీ పద్మశాలీ కులానికి చెందిన కొన్ని ప్లాట్లను ఎస్సీ కులానికి చెందిన కొందరు కబ్జా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇండ్ల నిర్మాణం చేపడుతుంటే అడ్డుకుంటూ కబ్జాచేసి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వెంటనే స్పందించిన సీపీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీపీని కలిసిన వారిలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కష్ణ ప్రసాద్, వావిలాల మురళీ, వెంగళ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగారాఘవరెడ్డి 60వ జన్మదిన సందర్భంగా సోమవారం 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్‌కుమార్ జంగా రాఘవరెడ్డిని కలిసి గజమాల, శాలువాతో సన్మానించి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, అశోక్, గంగుల రాజిరెడ్డి, చిన్న, సురేందర్, విక్రాంత్, దేవర రమేష్, మాచర్ల శేఖర్,అర్చన, ప్రగతి,చింటూ, ప్రేమ్,అఖిల్, మున్నా వినోద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని నందనంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మతిచెందిన పెసరు వెంకటలక్ష్మీ , బర్ల యాకమ్మల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య, బొమ్మినేని రాకేష్ రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు యాకార సాంబయ్య, గ్రామ అధ్యక్షుడు బండి సంపత్‌గౌడ్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయుడు చక్రపాణికి ఘననివాళి

నవతెలంగాణ-వేలేరు



జెడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేసిన తుమ్మ చక్రపాణి ఈనెల 2న మృతి చెందగా సోమవారం వేలేరు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గౌరీశెట్టి రాజన్న ఆధ్వర్యంలో సంతాప సమావేశం ఏర్పాటు చేసి మౌనంపాటించి నివాళులర్పించారు. రెండుదశాబ్దాలకుపైగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తించి తెలుగు ఉపాధ్యాయులుగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన చక్రపాణి సేవలను కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయురాలు పోతుల ఉమాదేవి, పిడి సునీల్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు దయాకర్, ఉపాధ్యాయ బృందం మాటలు, పాటలు, కవితలతో అతని సేవలను గుర్తుచేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-ఆత్మకూరు



ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారు ? వారు బీసీలు ఎలా అవుతారంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మీడియా ముఖంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ఇన్చార్జి మైదం రవి అన్నారు. సోమవారం మండలం కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జస్టిస్ రాజేందర్ సచ్చార్ కమిటీ గతంలో తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల స్థితిగతులను పరిశీలించి దళితుల కన్నా ముస్లింల స్థితిగతులు బాగు లేవని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని ఆ విషయం కేంద్ర సహయ మంత్రికి తెలియక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో నూటికి 90శాతం ముస్లిం లు పేదలు దుర్భర జీవనం సాగిస్తున్నారని వారు ఓసి జాబితాలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్దంగా ముస్లింలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, సయ్యద్ సలీం, షేక్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

నవతెలంగాణ-ఆత్మకూరు



నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అన్ని విధాల అండగా ఉంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని అగ్రంపహాడ్‌కు చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మాదాసీ ఏలియా తండ్రి కట్టయ్య సోమవారం మతి చెందగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. గోనేల నర్సింహ రాములు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ బోరిగం స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, అగ్రంపహాడ్ జాతర చైర్మన్ రమేష్, కాంగ్రెస్ నాయకులు అలువాల రవి, ముద్దం కృష్ణ ,ధర్మేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు





- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**

నవతెలంగాణ-ధర్మసాగర్

కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం మండలంలోని ముప్పారం పరిధిలోని కేజీబీవీని జిల్లాకలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిగదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ మాధవిని అడిగి తెలుసుకున్నారు. వివిధ తరగతుల విద్యార్థినులతో పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ విద్యార్థులతో చర్చించి అనంతరం వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పదవతరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఫలితాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పత్రికా సమావేశాన్ని నిర్వహించి, మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో రూ.7.50 లక్షలతో వివిధ అభివద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అమ్మఆదర్శ పాఠశాలకమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించారు. ఎంపీ ల్యాడ్స్ నుండి మంజూరైన నిధులతో విద్యుత్తు, హైమాస్ట్ లైట్లు తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్‌శాఖ నుండి రూ.25 లక్షలతో అప్రోచ్‌రోడ్డు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా చెప్పారు.కేజీబీవీ లోని ల్యాబ్స్, లైబ్రరీ, స్పోర్ట్స్,ఇతర మౌలికవసతులను పరిశీలించినట్లు చెప్పారు. అదనంగా కావలసిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధంచేసినట్లయితే నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు,ఇతర అభివృద్ధి పనులను చేయించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ పవిత్ర, తహసీల్దార్ జి.సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, కో-ఆ ర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నాణ్యతతో నిర్మించాలి

ఇందిరమ్మ మోడల్‌హౌస్‌ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం వివరాలు హౌసింగ్‌అధికారి రాజేందర్‌ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఎంఈఓ రాంధన్, అధికారులు పాల్గొన్నారు.

అనంతరం మండల కేంద్రంలోని బీసీ,ఎస్సీసంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు అందించే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టల్స్‌ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు ఉన్నారు.

కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలి

- **రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి జి.రవి**

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాని నివారించి పర్యావరణాన్ని హరితవర్ణంగా మార్చే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి జి.రవి పేర్కొన్నారు. సోమవారం 'పర్యావరణ స్థిరత్వం-2025' అంశంపై ఎన్ఐటీ వరంగల్‌లో మిషన్ లైఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి స్పాన్సర్‌తో అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో వర్క్‌షాప్ నిర్వహించగా రవి ముఖ్య అతిథిగా, ప్రత్యేక అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.సత్య శారదదేవి, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధిలు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ కన్వీనర్లుగా వ్యవహరించిన ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా , ప్రొఫెసర్ పి.వెంకటేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతీపౌరుడి మీద ఉందని పేర్కొంటూ, ఎన్ఐటీ వరంగల్‌లో చేపట్టిన ప చ్చదనం కార్యక్రమాల వివరాలు తెలియజేశారు.



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.సత్యశారదదేవి మాట్లాడుతూ పర్యావరణ అనుకూల జీవనశైలిని ప్రోత్సహించడంలో ప్రభుత్వచర్యలను వివరించారు. ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థి, ముఖ్య అతిథిగా జి. రవి ప్రసంగిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తీసుకుంటున్న చర్యల ప్రణాళికను వివరించారు. పచ్చదన కార్యక్రమాలను కాపాడటంలో సమష్టి బాధ్యత ప్రాముఖ్యత వివరించారు.

కాకతీయ యూనివర్సిటీలో అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రచారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కాకతీయ యూనివర్సిటీ మైదానంలో వాకర్స్‌ను కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని ప్రచారం చేశారు. మైదానంలోని ఉపాధ్యాయులను, అధ్యాపకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉన్నత విద్యారంగంలోని సమస్య లు పరిష్కారం కోసం తానుఎంతో కృషి చేశానని కాకతీయ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలకు తన సీడీపీ నిధులనుంచి రూ.20లక్షలు ఇప్పించానని గుర్తు చేశారు. మళ్లీ అవకాశం ఇస్తే మిగతా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నర్సిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్, ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆసనాల శ్రీనివాస్, డాక్టర్ గద్దం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సదాశివ, డాక్టర్ వి. నవీన్ ,టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి చంద్రయ్య, టిపిటిఎఫ్ బాధ్యులు రఘుపతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించనున్న ప్రభుత్వం

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో బీసీల కులగణన ప్రభుత్వం పారదర్శకంగ నిర్వహించిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సెంటర్ కు బీసీ కులగణన ఎస్సీవర్గీకరణ అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ శాయంపేట అంబేద్కర్‌సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ కులగణన సర్వే అత్యంత పారదర్శంగా ప్రభుత్వం నిర్వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం చేసిన బీసీ కులగణను సర్వే సరిగ లేదని మళ్లీ సర్వే చేయాలని కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం సిగ్గు లేటున్నారు.

గత ప్రభుత్వం సమగ్ర కుటుంబసర్వే చేసి కనీసం ఆ లెక్కలు కూడా ప్రజలకు చెప్పలేదని దుయ్యపట్టారు ప్రజ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు వుంటే చూసి భరించలేని కేటీఆర్ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం



రిజర్వేషన్లను ప్రభుత్వం అమలు చేస్తున్న తెలిపారు.

ఈ కార్యక్రములలో తెలంగాణ రాష్ట్రకనీస వేతన సలహామండలి సభ్యులు బాసాని చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, మండల, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరూరికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-జఫర్‌గడ్

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, ఎస్ఎస్ఆర్ గ్రూప్స్ చైర్మన్ సంపత్ రావు, వరంగల్ రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ బిజెపి ముఖ్య నాయకులు మేకల సారంగపాణి,



ముఖ్య నాయకులు, కార్యకర్తలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే ప్రశాంత ఆలోచనలు

- **కాకతీయ యూనివర్శిటీ వీసీ ప్రతాప్ రెడ్డి**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంపూర్ణ ఆరోగ్యంతోనే ప్రశాంత ఆలోచనలు సాధ్యమని కాకతీయ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఆర్యోగకేంద్ర ఇంచార్జ్ ఆచార్య ఎన్.ప్రసాద్ అధ్యక్షతన యూనివర్శిటీ మహిళా అధ్యాపకుల సంఘం, హనంకొండ వాసవి హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మహిళ ఒక గుర్తింపు అన్నారు. ఆరోగ్యకరమైన దేహంతోనే మంచి మైండ్ అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి మొదటిస్థానం ఇవ్వాన్నారు. విద్యార్థులు మంచి ఆరోగ్యకరమైన జీవనం, పౌష్టిక ఆహారం, సానుకూల ధృకృథంపై దృష్టిసారించాన్నారు. ముందస్తు అవగాహన, గుర్తింపుతో సమస్యను తొలి దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చన్నారు. డాక్టర్ వాసవి, డాక్టర్ పద్మజను అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ఒత్తిడితో మహిళా సతమతం అవుతుంది అన్నారు. కుటుంబం, వృత్తుల మధ్య అసమతుల్యతతో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం లేదన్నారు.

డాక్టర్ వాసవి మాట్లాడుతూ చిన్నచిన్న లైఫ్‌స్టైల్ మార్పుల తో పెద్ద పెద్ద వాటిని నుంచి బయట పడవచ్చు అన్నారు. డైట్, యోగ, మెడిటేషన్, వ్యాయమంపై శ్రద్ధపెట్టాలన్నారు. కాన్సర్ గురుంచి బయపడవలసిన అవసరం లేదన్నారు. తొలిదశలో గుర్తుంచి మందులతో బయట పడవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ, డాక్టర్ సిజే.శ్రీలత, డాక్టర్ బి.దీపా జ్యోతి, మహిళా అధ్యాపకులు, మహిళా బోధనేతర ఉద్యోగులులు పాల్గొన్నారు.

బడుగులకు అండగా నిలిచిన నేతలకు కృతజ్ఞతలు

- **బుడగ జంగాల జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకష్ణకు, ఎస్సీ వర్గీకరణ చేసి మొదటి గ్రూపులో 15 సంచార జాతుల్లో చేర్చి ఒక శాతం రిజర్వేషన్ కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి బుడగ జంగాల జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణను స్వాగతిస్తూనే 15 కులాలలో ఆర్థికంగా బలోపేత మైన పంబాల, మన్నే రెండు కులాలకు తొలగించి ఆర్థికంగా వెనుకబడిన దాసరి, ఓలియో దాసరి కులాలను చేర్చి వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో బుడిగ జంగం గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు వేణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిర్ని వెంకట్, కార్యవర్గ సభ్యులు సిరిగిరి సంపత్ కుమార్, చంద్రమౌళి, సారంగపాణి, శ్రీనివాస్, మస్తాన్, మధు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ వెంకట్‌స్వామి నామినేషన్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ స్టేట్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ నుండి కాజీపేట నివాసి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. పాత పెన్షన్ సాధనే ప్రథమ ధ్యేయంగా ఉపాధ్యా యుల సమస్య పరిష్కారం కోసం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడం కోసం నల్గొండ కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారికి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయ అధ్యాపకులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సింది అని డాక్టర్ కొలిపాక వెంకటస్వామి కోరారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, పర్యావరణ కార్యకర్త దేశం కోసం ప్రకాష్, చాపర్తి కుమార్‌గాడ్గే, ఉపాధ్యాయులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాయినికి అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి తనవంతు సేవలు అందిస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-రాయపర్తి



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహారుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిసమక్షంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ.నయీంతోపాటు ముఖ్య నాయకులు సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హాజరుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అన్నారు. బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, ఎండి నాయిమ్ నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.

నమ్మించి మోసం చేయడం ఎర్రబెల్లికి వెన్నతో పెట్టిన విద్య

ఎర్రబెల్లి దయాకర్ రావుకు నాయకులను, ప్రజలను నమ్మించి మోసం చేయడం వెన్నతోపెట్టిన విద్య అని బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతికి మారుపేరుగా నిలిచింది అన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నా రని, నమ్మిన నాయకులను వెనుకనుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడత అన్నారు. వీరితోపాటు సుమారు 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం ఫిబ్రవరి 11, 2024

కాళేశ్వరం ఆలయంలో భక్తుల సందడి

నవతెలంగాణ-కాళేశ్వరం



కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. మహా మహాకుమాభిషేకం ముగిసిన తర్వాత సోమవారం రావడంతో గోదావరి స్నానాలు చేసి ముందుగా భక్తులు గోదారి మాతకు ప్రత్యేక పూజలు చేసి, సైకత లింగాలు చేసి, దీపాలు ముట్టించారు. అనంతరం కాళేశ్వరం ఆలయం కొచ్చి శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, పార్వతి అమ్మవారి దర్శించుకున్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

నవతెలంగాణ-వెంకటాపురం



అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించాలని కోరారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అద్దె భవనాలు లేకుండా శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. కుమ్మరి శ్రీను, సడాలు, బీక్షావతి, రత్నకుమారి, సత్యనారాయణమ్మ, హంసరేఖ, స్వరూప, ఈశ్వరి, విజయలక్ష్మి, చంద్రకళ, బేబి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా జరిగిన కులగణన

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.సోమవారం మండలకేంద్రంలో రాలచెట్టు నుండి బస్టాండ్ వరకు కాంగ్రెస్ నేతలు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసి కులగణ సర్వే, ఎస్సి వర్గీకరణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదన్నారు.గత బీఆర్ ఎస్ పాలనలో 2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించి సర్వే చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పని చేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, టౌన్ అధ్యక్షుడు రమేష్, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ, పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, గాజర్ల అశోక్, పోలునేని లింగారవు, తక్కలపల్లి రాజు,నడిగోటి రాము, అప్పం కిషన్, సుదర్శన్‌గౌడ్, రాజేశ్వర్‌రావు, రవీందర్, ధర్మారావు, శివారెడ్డి, బక్కిరెడ్డి వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ-తాడ్వాయి





మేడారంలో మినీ జాతర ఈ నెల 12 నుంచి 15 వరకు జరగనుండగా, భక్తులు ముందస్తుగానే వచ్చి దర్శించుకుని వెళ్తున్నారు. మేడారంలో లక్షలాదిమంది భక్తులు వస్తున్నారు, వనదేవతల దర్శనం అనంతరం విడిది ప్రదేశాలలో వంటలు చేసుకుని విందులు చేసుకొని వెళ్తున్నారు. ఇందుకు గాను పారిశుద్ధ్యం లేకుండా ముందు నుండే ముందస్తుగానే జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి దేవదాస్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. మేడారంలో రద్దీగా ఉండే ప్రదేశాలు గద్దెల ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు, చిలకలగుట్ట, ఇంగ్లీష్ మీడియం, మేడారం వీధుల గుండా ఉన్న చెత్త చెదారం జంతువుల కాలేబరాలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్‌ను చల్లిస్తున్నారు. కాకుండా సాయంత్రం సమయాల్లో రోడ్డుపై వీధుల గుండా దుమ్ము లేవకుండా టాంకర్ల ద్వారా నీటిని చల్లుతున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. చెత్తాచెదారం తొలగించారు. మేడారంలోని వీధుల గుండా నీటిని చల్లించారు. దుర్వాసన వెదజల్ల గుండా, ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా బయోరిక్, కీమోపాస్ ద్రావణాలను పిచికారి చేస్తున్నారు. గత జాతర్లలో కంటే ఈసారి మినీ జాతరకు ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్‌రావు, మేడారం స్థానిక పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్ కుమార్, మిగతా గ్రామ పంచాయతీల, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ జండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 24 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి అత్యధిక సర్పంచి స్థానాలు గెలుపొందడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మారుమూల కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా అభివృ చేశామని అన్నారు. గోదావరి నది జలాలను ఇంటింటికి సరఫరా చేసి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందాలు నింపామని, కరెంటు సమస్యను పూర్తిగా పరిష్కరించామని అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుదీకరణ చేపట్టి పూర్తి చేశామన్నారు. పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు కట్టించామని తెలిపారు. అధికారం అనేది శాశ్వతం కాదని స్థానిక ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలలో అభివృద్ధి అడ్డుకుంటున్నారని, బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు ఉచిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్,సిహెచ్ విద్యాసాగర్ లావణ్య,శోభ రఘుపతిరావు, బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

ములుగు జెడ్పీ మాజీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-తాడ్వాయి



420హామీలు ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడి నాగజ్యోతి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల స్థానిక ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు బకాయి పడ్డ రైతు భరోసా డబ్బులను ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, ఎకరానికి రూ.15వేల చొప్పున ఇస్తామని చెప్పి రూ.12ఇవ్వడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటి వరకు 40శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందని, మిగతా రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఈ అబద్ధపు హామీలను ప్రజలలోకి తీసుకెళ్లి పూర్తిగా వివరించి, మండలంలో గతంలో కంటే ఎక్కువ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రజలలోకి తీసుకెళ్లి తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపులాలయ, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్లు కాక లింగయ్య, రేగ నరసయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, ముంద్రాతి రాజమౌళి, బిఆర్ఎస్ మహిళా నాయకులు ఇర్ప విజయ, నాగమ్మ, బీరెల్లి మాజీ సర్పంచ్ జాజ చంద్రం, కొండూరి నరేష్, మాజీ సర్పంచులు గొంది శ్రీధర్, ఊకే మోహన్ రావు, సిద్దబోయిన శివరాజ్, ద్వారక నర్సింగరావు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులు ఆదేశించారు.



పాడి పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం

నవతెలంగాణ-టేకుమట్ల

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పశుగణాభివృద్ధి సంస్థ తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో మండలంలోని పంగిడి పల్లి గ్రామంలో గేదెలకు పాడి పశువుల గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. పాడి పశువులకు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయగా పుట్టిన మేలు జాతి ఆడదూడలను సోమవారం ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మల్లేశ్వరి, రఘుబాబు, ఉమ్మడి జిల్లా పశు గ్రామ సంస్థ కార్యనిర్వహణ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ చిట్యాల, టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ పాడి ఆవులను, గేదెలను వాటికి పుట్టిన దూడలను శిబిరానికి తీసుకు వచ్చి లింగ నిర్ధారిత పరీక్షలు చేయించుకున్నట్టు తెలిపారు. అనంతరం దూడలకు నట్టల మందులు వేశారు. క్యాల్షియం మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, నేరెళ్ల రామకృష్ణగౌడ్, స్వామిరావు, చిట్యాల టేకుమట్ల మండలంలోని ఆయా గ్రామాల పాడి రైతులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

దళితబంధు నిధుల కోసం మంత్రికి వినతి

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం దేవస్థానంలో జరిగిన మహా కుంభాభిసేవానికి హాజరైన మంత్రి శ్రీధర్‌బాబును డివిజన్‌లోని మలహర్, మహాముత్తారం, మహదేవ్‌పూర్, కాటారం, పలిమల మండలలాకు చెందిన 50మంది దళితబంధు లబ్ధిదారులు కలిసి కలేక్టర్ ఏకౌంట్లో ఫ్రీజింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయలని వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి స్పందిస్తూ త్వరలో తప్పకుండ స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కర్యక్రమంలో దళితబంధు సాధన సమితి జిల్లా అద్యక్షులు నముండ్ల సంపత్ మహరాజ్, వేమునూరి జక్కయ్య భూతం మధుకర్, చకినారపు చందు, వెంకన్న, పంతాకాని లస్మన్న, జాడి శేఖర్, మేడిపల్లి సతీష్, వావిళ్ల చంద్రయ్య, దామెర ముత్తయ్య, తాళ్లపల్లి నగేష్, మేడిపల్లి వెంకటయ్య సంతోష్, అత్కురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 27న జరుగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఒలు, ఏపిఓలు, ఓపిఓలు, రూటు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుందని, 11వ తేదీన నమినేషన్లు పరిశీలన, 13న నామినేషన్లు ఉప సంహరణ ఉంటుందని పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా 13వ తేది సాయంత్రం ఫైనల్ అవుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ వ్యాప్తంగా 7పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, పోలింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పిఓలు, ఏపిఓలు, ఓపిఓల విధుల చాలా కీలకమని తెలిపారు. ఎన్నికలకు 13 మంది పీఓ లు, 12 మంది ఏపిఓలు, 24 మంది ఒపిఓలను నియమించామని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. 17ఏ ఉండదని కౌంటర్ ఫైల్ మాత్రమే ఉంటుందని, ఓటరుతో కౌంటర్ ఫైల్‌పై సంతకం తీసుకోవాలని, కౌంటర్ ఫైల్‌పై ఓటరు సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్యలో మాత్రమే నంబర్లు రాయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జి5 రూమ్‌లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , శిక్షణా నోడల్ అధికారి సీపీఓ బాబురావు, ఆర్డీఓ రవి పాల్గొన్నారు.

మేడారంలో కోళ్ల వ్యర్థాలను పడేయొద్దు

జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారంలో ఎక్కడ పడితే అక్కడ వీధుల గుండా కోళ్ల వ్యర్థాలను పడేయొద్దని ములుగు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య, ఎంపీఓ శ్రీధర్‌రావు అన్నారు. సోమవారం మేడారంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మేడారం పరిసర ప్రాంతాల్లో ఉండే చికెన్ సెంటర్ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12నుండి 15వరకు జరిగే మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులు చికెన్, మటన్‌లు ఎక్కువగా కొనుగోలు చేస్తారని, వాటి వ్యర్థాలను వీధుల గుండా పరిసరాల్లో ఎక్కడబడితే అక్కడ పడేరాదన్నారు. జంతు కోళ్ల కళేబరాలను 'మాంసం వ్యర్థాలు వేయు చెత్త డబ్బాలో' వేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రతి షాపు వారికి, ఒక మాంసం వ్యర్థాలు వేసే చెత్త డబ్బాను అందించారు. దుకాణదారులు, యజమానులు ఇప్పటి నుండి కోళ్ల మాంసాహారాలను, మేకల వ్యర్థ పదార్థాలను ఈ చెత్త డబ్బులోనే వేయాలని సూచించారు. ఎక్కడబడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇన్చార్జీలు, పంచాయతీల సిబ్బంది, మేడారంలో కోళ్ల షాపు (చికెన్ సెంటర్) దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

చల్వాయి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట



చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు. నాలుగు,ఐదవ తరగతుల విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు ఎంతో ఉత్సాహంగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కార్ సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా వివిధ సబ్జెక్టులకు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం వలన నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలని విషయం స్వీయ అనుభవం పొందారని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదన్నారు. విద్యార్థులు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కీషి చెయ్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా శశి, నిత్య , జోష్ణ, బ్లెస్సి, స్వాత్విక్ చారి, ఒస్మిత ,పౌర్ణ, శాన్వి, అక్షర ,మాన్వి ,అభిరామ్, కార్తీక్ ,చైత్ర ,శివ, అర్చన, శ్రీ చందన ,భూమేశ్వర్, పూర్ణ, రేవంత్ ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగినది. స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బందం ఆర్. వాసుదేవ రెడ్డి, మాధవి లత ,రాణి , పావని, స్రవంతి ,మమత పాల్గొన్నారు.


నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వినియోదారులు సహకరించాలి టౌన్ఏఈ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగాదారులు సహకరించాలని సోమవారం టౌన్ ఏఈ విశ్వాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా భూపాలపల్లిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్, లారీల అడ్డాల వద్ద కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం వల్ల 5 ఇంక్లైన్ కమాన్ నుండి కలెక్టర్ ఆఫీస్ మధ్యలో ఉన్న ప్రాంతాల్లో ఉదయం 8:30గంటల నుండి ఒంటిగంట వరకు, మధ్యానం 3గంటల నుండి 5:30 గంటల వరకు ఆయా ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



మేడారం జంపన్న వాగు ప్రాంతం చీకటిమయం

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం మినీ జాతరకు ముందస్తుగానే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుంటున్నారు. పగటిపూట పర్వాలేదు కానీ, రాత్రిపూట సమయాల్లో అధికారులు లైట్లు పెట్టకపోవడంతో అంధకారంగా మారింది. రాత్రిపూట దర్శనాలు చేసుకోవడానికి వచ్చే భక్తులు స్నానాలు చేసుకోవడానికి రాత్రిపూట నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. రాత్రి సమయంలో బ్యాటరీ ఆఫ్ టాప్స్ లా ద్వారా కూడా నీరు బందు చేస్తున్నారని, నీరు రాక ఇబ్బంది పడుతున్నట్లు భక్తులు ఆవేదన చెందుతున్నారు. అసలు మేడారం వచ్చి జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరిస్తేనే అదష్టమని భావించే భక్తులు జంపన్న వాగులో నీరు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బ్యాటరీ ఆఫ్ టాప్స్ కూడా రాత్రి సమయాలలో సరిగా రాకపోవడం, జంపన్న వాగు ప్రాంతంలో స్ట్రీట్ లైట్లు వెలగకపోవడం అందాకారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి ఇప్పటినుండి మినీ జాతర వెళ్లే వరకు స్నానాల నీరు, వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని భక్తులు కోరుకుంటున్నారు.



జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో చల్వాయి విద్యార్థి ప్రతిభ

ప్రధానోపాధ్యాయులు కే మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా కేంద్రంలో జరిగిన భౌతిక రసాయనశాస్త్రం టాలెంట్‌టెస్ట్‌లో చల్వాయి జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థిని డి కారుణ్య అద్భుతమైన ప్రతిభ చాటిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మల్లారెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లా జెడ్పిహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన భౌతిక రసాయన శాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో జెడ్‌పిహెచ్‌ఎస్ చల్వాయి విద్యార్థిని ప్రదర్శించిన ప్రతిభ శ్లాఘనీయమైనదన్నారు. తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించి పాఠశాలకు ఘనత తీసుకొచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమయ్యాయని అన్నారు.ఈ ఏడాది జిల్లా స్థాయిలో జరిగిన గణిత ఒలంపియాడ్‌లో మూడో స్థానాన్ని, సాంఘికశాస్త్రం టాలెంట్‌టెస్ట్‌లో మొదటి స్థానాన్ని, నేటి భౌతిక రసాయన శాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో మొదట స్థానాన్ని పొందడం పాఠశాలకు గర్వకారణ మన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.మల్లారెడ్డి, ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు ఎస్ చంద్రారెడ్డి కారుణ్యను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బి. శ్యామసుందర్‌రెడ్డి, ఎ రమాదేవి, ఎస్. శ్రీనివాసరావు, ఎం. వెంకటంరమణ మూర్తి, సి. హెచ్. శంకరయ్య, ఎం. సుధాకర్, జి. సారయ్య, సి. హెచ్. బాబుదొర, అన్నపూర్ణ, పి. శ్రీదేవి, డి. స్వాతి, కె. అవంతిక పాల్గొన్నారు.

లయన్స్ సేవా సంకల్పం గొప్పది

- న్యాయమూర్తి ఎల్.నరసింహ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

సమాజంలోని అవసరార్థులకు సేవ చేయాలని సంకల్పం ఉండడం చాలా గొప్ప విషయమని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జనగామలో జరిగిన లయన్స్ చందుపట్ల రీజియన్ మీట్ రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా అవసరార్థులకు ప్రత్యేకించి అంధత్వ నివారణకు చేస్తున్న నిస్వార్థ సేవ అభినందనీయమని అన్నారు. ఈ సంస్థలోచేరి పనిచేయడం గొప్ప అదృష్టంఅన్నారు. లయన్స్ వేదికగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులని ఆయన కొనియాడారు. తనను పరిచయం చేసిన ప్రొఫెసర్ వి.గోపాల్‌రెడ్డి లాంటి ప్రముఖులు ఈ సంస్థలో ఉండడం సంస్థ ప్రతిష్టకు వన్నె చేకూరుస్తుందనడంలో సందేహం లేదని అన్నారు. రీజియన్ మీట్ పేరుతో జనగామ సదర్శించడం తనకు ఆనందం కలిగిందని ఇందుకు రవీందర్ రెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రచురించిన సావనీర్ ను జస్టిస్ నరసింహారెడ్డి ఆవిష్కరించారు.

సభాధ్యక్షుడు రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తన రీజియన్‌లో ఉన్న 12 క్లబ్‌ల సారథులు పోటాపోటీగా పనిచేస్తున్నారని అందరికీ అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాట్ లీడర్స్ వి. శారద, కె.రాజమౌళి, అదనపు కార్యదర్శులు కుర్రేముల యాదగిరి, క్రిష్ణ జీవన్ బజాజ్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, శ్రీరాం శ్రీనివాస్, రీజియన్ మీట్ బాధ్యులు డాక్టర్ జె. బాలాజీ, పెద్ది రాజిరెడ్డి, బానోత్ రవి నాయక్, పప్పు వెంకట్ రెడ్డి, కన్న శ్రీనివాస్, హెూస్ట్ క్లబ్ జనగామ సూర్య అధ్యక్షుడు నల్ల యాదగిరి, ఏళ్ల సతీష్, బెజ్జం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి 'రేపటి వెలుగు' ఎంపిక

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్ కలం నుండి జాలువారిన 'రేపటి వెలుగు' కవితా సంపుటి జాతీయ పురస్కారానికి ఎంపికైంది. కొనిరెడ్డి ఫౌండేషన్ ,చదువుల సాహిత్య కళావేదిక, డి.కె.చదువుల బాబు అధ్వర్యంలో అందించే పురస్కారం ఎంపిక సమాచారం సోమవారం లగిశెట్టి ప్రభాకర్‌కు లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ కళా, సాహిత్య రంగాల్లోని సేవలను అభినందించారు. అతి త్వరలోనే ఈ రచన గౌరవసత్కారాన్ని అందజేస్తామని డీకే.చదువుల బాబు వివరించారు. లగిశెట్టి ప్రభాకర్ ఈ పురస్కారానికి ఎంపికకావడం పట్ల జిల్లా కళా, సాహిత్యసంస్థలు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ యువతను ప్రోత్సహిస్తా

నవతెలంగాణ-జఫర్‌గఢ్



గ్రామంలో రాబోయే రోజులలో అన్నివిధాల ఆదుకుంటానని నాకున్న ఏకైక లక్ష్యం యువతలో ఐకమత్యం పోటీతత్వం పెరగలన్నదే నా లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కోసం రూ.10వేలు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.20 వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని కళ్లెం గ్రామంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన కొరకు రూ.20వేలు జనగామ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల అంజనేయులు సోమవారం అందజేశారు.

ప్రణాళిక ప్రకారం డ్రైనేజీలు నిర్మించాలని వినతి



నవతెలగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీని సరైన మార్గంలో నిర్మించి నీటి ప్రవాహం సజావుగా సాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, కాలనీవాసులు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి జీ లో బైండ్ల వారి కాలనీలో సంతకాల సేకరణ చేసి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరి ఎల్లయ్య, సుధాకర్, గాదె కుమారస్వామి, బక్కయ్య, సుషమ్మ మల్లయ్య, కసరమైన రాజు, హెల్మ కంటి సుమన్, నరేష్, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

హాసినికి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-బచ్చన్నపేట



సిద్దిపేటలో జరిగిన శత సహస్ర సూర్య నమస్కారాలు రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-25 విభాగంలో ఆలింపూర్ గ్రామానికి చెందిన హాసిని 1232 రౌండ్స్ సూర్య నమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి గెలుపొందింది 11 ఏళ్ళ ఉన్న ఈ బాలిక సిద్దిపేట కేంద్ర విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతున్నది తల్లిదండ్రులు భార్గవి గణేష్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరో వైపు యోగా శిక్షకుడిగా రాణిస్తూ తను కూడా పోటీలలో పాల్గొని 760 రౌండ్లు సూర్య నమస్కారాలు చేసి రాష్ట్రస్థాయి 10వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భమ జ్యోతిభాస్కర్, మంతపూర్ రాములు, పాకాల కర్ణాకర్, పెదపాటి కరుణాకర్ రెడ్డి, ఎండి. నజీర్, పారుపల్లిపరమేశ్వర్, గ్రామస్తులు అభినందించారు.

బాడీ బిల్డర్‌కు అభినందన

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాత కోటి నితిన్ ఆదివారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన జూనియర్ బాడీ బిల్డర్ బిల్డింగ్ ఫిట్నెస్ లో నేషనల్ లెవెల్‌లో మూడో 3 ర్యాంక్ సాధించగా కోడూరు శివకుమార్ గౌడ్ అభినందించాడు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యం

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు సుకన్య, ఇందిరా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు అధిక ప్రాధాన్యత లబిస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుకన్య అన్నారు. సోమవారం పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సునీతరావు మాట్లాడుతూ ప్రతీమహిళా కార్యకర్త సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి, బుర్రెడ్డి శ్రీలత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మున్నీ బేగం, జిల్లా కార్యదర్శి సక్కుబాయి, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, జక్కుల రేణుక, వడ్లకొండ తారా, భాగ్యలక్ష్మి, వేమళ్ల పద్మ, ఉమ మహేశ్వరి, దేవేంద్ర, సుమతీ, ఉమా, రజియా, నవ్య శ్రీ, లక్ష్మీ , కౌసల్య పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేసి పదవులు పొందిన మహిళా నాయకురాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, డైరెక్టర్ లు నామాల శ్రీను, భన్సీ నాయక్ పాల్గొన్నారు.

జాతర నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి





- భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలి
- బ్రహ్మోత్సవాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 25 నుండి మార్చి 1 వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల నాటికి ఏర్పాట్లను పూర్తి చేసేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మండపంలో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులకు తాగునీటి సౌకర్యంతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లను, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించా రు. జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.

రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించేందుకు ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖలు సమన్వయంతో సత్వరమే మరమ్మతు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లమధ్యలో ఉన్న గుంతలను పూడ్చి వేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాలతో పాటు, మూలమలుపుల వద్ద, తాత్కాలిక మరుగుదొడ్ల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని జాతరలో ప్రచారాల కోసం ఎలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లపై ప్రతిరోజు వివిధ శాఖల అధికారులు సమీక్షించుకోవాలని తెలిపారు. జాతరలో పారిశుద్ధ్య పనులను వెనువెంటనే చేపట్టేందుకు అధిక సంఖ్యలో సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సమన్వయ సమావేశంలో జాతర నిర్వహణ నోడల్ అధికారి, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వసంత, జిల్లావైద్య అధికారి మల్లికార్జున్ రావు, డీపీఓ స్వరూప, పాలకుర్తి, చిల్పూరు ఆలయాల ఈవోలు సల్వాదిమోహన్‌బాబు, లక్ష్మీ ప్రసన్న, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి, పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, విద్యుత్‌శాఖ డీఈ రాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఎఈలు రణధీర్, ప్రశాంతిలతోపాటు వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభను కనబరచాలి

- వెనకబడిన విద్యార్థినీలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలి
- సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-పాలకుర్తి

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థినులు ప్రతిభను కనబరిచి పదికి పది జీపీఏ సాధించే విధంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. విద్యార్థినీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పది పరీక్షలపై విద్యార్థినీలు ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థినీలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టిసారించడంతోపాటు చొరవ చూపాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థినీలకు భోజనం అందించాలని, మాన్యమైన ఆహారాన్ని అందించినప్పుడే విద్యార్థినిల ఆరోగ్యంగా ఉంటూ విద్యపై దృష్టి పెడతారని తెలిపారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థినిలను ప్రోత్సహించాలన్నారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్.వెంకన్న, పాలకుర్తి తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత



- అన్ని సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం
- ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే ప్రాదేశిక ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇచ్చి గెలిపించుకుంటామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీ తోపాటు, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. మొదటినుండి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ జెండా మోసి, ఎమ్మెల్యేగా గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గెలిపించుకొని వారి రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రం అప్పులఊబిలో ఉన్నప్పటికీ ధైర్యసాహసాలతో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. పదేళ్లలో చేయలేని రుణమాఫీని ఒక్క ఏడాదిలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులవలె పనిచేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ సంక్షేమ పథకాలను గుండెల్లో పెట్టుకున్నారని, ఆ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థితో పాటు ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయని, సమన్వయంతో పని చేసేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మాజీఎంపీపీ గద్దంయాకసోమయ్య, నాయకులు గోనె మహేందర్‌రెడ్డి, మాజీసర్పంచ్ శ్రీనివాస్, పట్టణఅధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, పెనుగొండ రమేష్‌లు పాల్గొన్నారు.

శ్రమజీవుల సంక్షేమం పట్టని బడ్జెట్

- హైదరాబాద్ ధర్నాకు భారీగా తరలిన నాయకులు
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్



నవతెలంగాణ-జనగామ/పాలకుర్తి రూరల్

దేశంలో కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మికుల, ప్రజల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ సోమవా రం హైదరాబాదులో చేపట్టిన ధర్నాకు జనగామ జిల్లా నుంచి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు ఆ సంఘాల శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయింపులు సవరించి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌ని సవరించి పునపరిశీలన చేసి మరలా బడ్జెట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, అందులో తెలంగాణ మీద మరింత కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. ఈ బడ్జెట్లో అన్ని రాష్ట్రాల మాదిరిగా అన్నిరకాల పన్నును కష్టజీవుల కష్టం నుంచి పన్నుల చెల్లిస్తూ ఉంటే, అదే కష్టజీవుల బతుకులను బాగు చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల కోసం బీహార్ రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు చేశారని అన్నారు. నిరంతరం ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరల విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. దేశంలో మాత్రం కార్పొరేట్ల లాభాల కోసం ధరలు పెంచుతూ సామాన్యులపై బరాలు మోపుతున్నారని అన్నారు. బడ్జెట్‌ను సవరించి, కార్మికరైతుల, ప్రజల సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చంద్రనాయక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, తెలంగాణ రజక వత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, శంకరయ్య నరసమ్మ, ఉపేంద్ర, సోమలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

108ను తనిఖీ చేసిన క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలానికి కేటాయించిన 108 అంబులెన్సు ను నల్గొండ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్, జనగామ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్‌లు సోమవారం తనిఖీ చేసి అంబులెన్స్ పరికరాలు, అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి శిరీష, పైలెట్ సురేష్ లకు వివరించారు.

రోడ్లను ఆక్రమించుకుంటే ఉపేక్షించేది లేదు : సీఐ మహేందర్‌రెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

స్వప్రయోజనాల కోసం రోడ్లను ఆక్రమించుకొని, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తూ, రాకపోకలకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. గూడూరుకు చెందిన పనికెర చేరాలు సాగుచేసుకున్న పంటలకు సాగునీరు అందించేందుకు రోడ్డుకు అడ్డంగా పైపులు వేయడంతో సోమవారం సిఐపైపులు వేసిన ప్రదేశాన్ని సందర్శించి పైపులను తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్లకు అడ్డంగా పైపులు వేసుకుంటే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరిగిన రైతులే బాధ్యులవుతారన్నారు. రోడ్లకు అడ్డంగా పైపులు వేసినా, రోడ్లను ఆక్రమించుకున్న, ధ్వంసం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య ఆదేశాలమేరకు సోమవారం మండలంలోని ముత్తారంను సందర్శించి ముత్తారం వాగునుండి అక్రమంగా ఇసుకను తరలించకుండా వాగులో కందకాన్ని తవ్వించామని తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కందకాన్ని పూడ్చిఇసుక తరలిస్తే కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుకను తరలించరాదని ట్రాక్టర్ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు దూలం పవన్‌కుమార్, యాకూబ్ హుస్సేన్, కానిస్టేబుల్ గొడిశాల రవిలు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల కోసం ఎదురు చూపులు..!

- పంపిణీ జరిగేనా...అడియాశలేనా..?
- ఇండ్లలో అర్హులు కాకుండా అనర్హులు నివసిస్తున్న వైనం
- అయోమయంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులు



నవతెలంగాణ-తరిగొప్పుల

గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని అక్క రాజుపల్లి గ్రామంలో 30 యూనిట్లు మంజూరు కాగా డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు వాటిని లబ్దిదారులకు పంపిణీ చేయకపోవ డంతో ఇండ్లులేని నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకోలేదు. ఇండ్ల నిర్మాణం పూర్తయి పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ పేదలకు గూడు లేక మానసికంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

గత ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం, వా టిని పంపిణీ చేయకపోవడంతో లబ్దిదారులు తీవ్రనిరాశకు గురవుతున్నారు. అయితే గతంలో రెండు మూడు సార్లు గ్రామసభ ఏర్పాటు చేసి లబ్దిదారులను ఎంపిక చేసినా, వారికి కాకుండా అనర్హులకు గుట్టుచప్పుడు కాకుండా జిరాక్స్ పట్టాలను అందజేయడంతో అసలైన లబ్దిదారులు ఏమీ చేయలేక, ఎక్కడ చెప్పలేక కుంగిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి ఖాళీ చేయించి అర్హులైన వారికి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

నాకు పట్టా అందించినప్పటికీ ఆ ఇంట్లో అనర్హులు ఉంటున్నారు :

బామండ్లపల్లి జనార్ధన్ అక్కరాజుపల్లి



గత ప్రభుత్వం నాకు 21 నెంబర్ గల ఇల్లును కేటాయించినట్లుగా పట్టా కాగి తాన్ని గతంలో ఇచ్చింది. ఆ ఇంటిలో అక్ర మంగా వేరే వాళ్లు నివసిస్తున్నారు. ప్రభు త్వం పట్టా పంపిణీ చేసినా కూడా నాకు కేటాయించిన ఇంట్లో నేను ఉండలేక పోతున్నా. నాకు కేటాయించిన ఇంటికి నా పేరుపైనే కరెంట్ బిల్లు వస్తుంది. కరెంట్ బిల్లు కూడా నేనే కడుతున్నాను. వెంటనే అధికారులు అనర్హులను ఇండ్ల నుంచి ఖాళీ చేయించి నా పేరుపై ఉన్న ఇంటిని నాకు కేటాయించాలి.

తొర్రూర్ ఎంపీడీవోగా పూర్ణచందర్‌రెడ్డి నియామకం..



నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

తొర్రూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వై.పూర్ణచందర్‌రెడ్డి సోమవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీఓ గా పనిచేసిన పూర్ణచందర్ రెడ్డి సోమవారం ప్రభుత్వం పూర్తిస్థాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించారు ఈసం దర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకా ర్యక్రమంలో కార్యాలయ సిబ్బంది వినయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ మోటార్ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ లక్కీ మోటార్స్ షోరూంను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.. మండల కేంద్రంలో బత్తిని రామమూర్తి గౌడ్ ఎలక్ట్రికల్ లక్కీ మోటార్ షోరూం ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజు ప్రారంభ దశలో నాలుగు బైకులను కూడా సేల్ చేయడం జరిగింది. మొదటి రోజు కొనుగోలు చేసినటువంటి మిత్రులకు యాజమాన్యం వారి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్, సీఐ భూక్య రవి కుమార్, ఎస్సై తిరుపతి, మండల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా.. ఉమామురళీనాయక్ జన్మదిన వేడుకలు



- ఎమ్మెల్యే మురళీ నాయక్ మంత్రికావడం ఖాయం.
- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సతీమణి భూక్య ఉమా జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహిం ంచారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్‌లు, శాలువాలతో పాటు బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుండే బారులుతీరిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోలాహలంగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నాయకులు అయిన శంతన్ రామరాజు సతీమణి మేనకతో కలిసి ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్, ఉమ దంపతులకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఉమా మురళీనాయక్ మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. ఒక ప్రజాప్రతినిధిగా తన హయాంలో పారదర్శక పాలనను అందించడమే కాకుండా మానుకోట అభివృద్ధిలో ముఖ్యభూమిక పోషించిందన్నారు. ఎందరో అభిమా నులను, ఆత్మీ యులను సంపాదించుకుందని గుర్తుచేశారు. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేసిన మానుకోట ఉక్కుమహిళ ఉమామురళీ నాయక్ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులతో మానుకోట ప్రజలకు సేవాలందించాలని ఆకాంక్షించారు. మానుకోట ప్రజల అభిమానం, అధిష్టానం ఆశీర్వాదంతో ఎమ్మెల్యే మురళీనాయక్ రానున్న రోజుల్లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం తథ్యమని ఆకాంక్షించారు. వచ్చే నాలుగేళ్ల మానుకోటకు స్వర్ణయుగమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల కృష్ణమూర్తి, వీరన్న, వీరస్వామి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్‌లు పాల్గొన్నారు.

హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్, వారు రూపొందించిన టేబుల్ క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో మురళీధర్ మాట్లాడుతూ అసోసియేషన్ వారి రూపొందించిన డైరీలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉపయోగపడే రీతిలో ఉందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్‌కు సంబంధించిన వివరాలను పొందు పరచడం అభిలా షనీయమని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామాలలో, మండ లాలలో విరివిగా ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్‌కుమార్ డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్లు కేవీ రాజు, పురుషోత్తం, గీత, శారద తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని కాచినపల్లి గ్రామంలో సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించారు. ఈపర్యటనలో భాగంగా మొదటగా కాచినపల్లి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఆంజనేయస్వామి ఆలయం ఉండడం వల్ల దుష్టశక్తులు ఇతర దుష్ప్రభావాలు తగలకుండా నిరంతరం ఆ గ్రామాన్ని ఆంజనేయస్వామి కాపాడతారాని, అలాంటి మహిమ గలిగిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషమన్నారు. అలాగే ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరగా పనులన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. సమీపంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు సమ్మయ్య, పాండు, కాంగ్రెస్ నాయకులు, కాచినపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సర్వే పారితోషికాలు ఏవీ..?

- నెల దాటినా అందని పారితోషికం
- నిరీక్షిస్తున్న సర్వే సిబ్బంది

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇంకా పారితోషికం అందలేదు. సర్వే ముగిసి నెల రోజులు గడిచినా వారికి పారితోషికం చెల్లించకపోవడంతో వారికి నిరీక్షణ తప్పడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో 54, మండలంలో 138 మంది సిబ్బంది సర్వేలో పాల్గొన్నారు

● ఇది పరిస్థితీ..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కుల సమగ్ర ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టింది. మున్సిపాలిటీలో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లను ఎన్యుమరేటర్లుగా నియ మించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, కాంట్రాక్టు అధ్యాపకులను ఎన్యు మరేటర్లుగా నియమించారు. గత డిసెంబర్ 24 తేదీ వరకు తమకు కేటాయించిన సంఖ్యకు అనుగుణంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఆయా కుటుంబాల సమాచారాన్ని ప్రత్యేక ఫామ్‌లలో నమోదు చేశారు. ఈసర్వేను క్షేత్రస్థాయిలో నిర్వహిం చేందుకు మండల స్థాయి అధికారులను సూపర్వైజర్లుగా నియమించారు. ఎన్యు మరేటర్లు చేసిన సర్వే ఫారాలను పరిశీలించి రోజువారిగా జరిగిన సర్వే వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు. అలా సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసేం దుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించారు.



సిబ్బంది వివరాలు సమర్పించాం..



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించిన సిబ్బంది వివరాలు, బ్యాంకు ఖాతాల నెంబర్లు ప్రభుత్వం కోరితే సమ ర్పించాం. త్వరలో నిధులు వస్తాయి.

-పి.శాంతికుమార్, మున్సిపల్ కమిషనర్ తొర్రూరు

● పెండింగ్‌లో పారితోషికాలు..

సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లకు రూ.పదివేలు, సూపర్‌వైజర్లకు రూ.12వేలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్కొక్క ఫారం నమోదు చేసినందుకు గాను 20 రూపాయల చొప్పున చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసర్వే ప్రారంభం రోజే ప్రభుత్వం జిల్లాకు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం. నెల రోజులు దాటినా పారితోషికాలు రాకపోవడం పట్ల సూపర్‌వైజర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. వాటిని త్వరగా చెల్లించేలా చూడాలని సర్వే నిర్వహించిన సిబ్బంది కోరుతున్నారు.

మల్యాలలో.. ఉద్యాన కళాశాల ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- కలెక్టర్ వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం మాల్యాల గ్రామంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాల్యాల గ్రామం పేరు మీద మంజూరైన ఉద్యానవన కళాశాల నిర్మాణాలు మల్యాలలోనే ఏర్పాటు చేయాలని చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ కోరారు సోమవారం శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కళాశాల నిర్మాణం కొరకు మల్యాల గ్రామంలో ఉన్న జేవీఆర్ హెచ్‌ఆర్‌ఎస్ కొండ లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయం కేంద్ర, కృషి విజ్ఞాన కేంద్ర వారికి చెందిన ప్రభుత్వ భూమి 154 ఎకరాల భూమి ఉందన్నారు మా గ్రామంలో నేలలు ఎర్ర నేల, నల్ల పత్తి నెలలు ఈ ప్రాంతంలో ఎక్కువగా భాగం సుగంధ ద్రవ్యాలు, పసుపు ఎర్ర మిరపకాయ మొదలైన వాటిని పండిస్తున్నదున ఉద్యాన రైతులకు నాణ్యమైన ఆదాయాన్ని అందించడం వల్ల ఉద్యానవన రంగానికి అపారమైన అవకాశం ఉందన్నారు. మా మల్యాల గ్రామం పేరు మీద వచ్చిన కళాశాలలో మా గ్రామంలోనే నిర్మించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు మహబూబ్ పాషా ఆవుల వెంకన్న తప్పట్లేదు ఎంకన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు

పిల్లలందరికీ ఫిజియోథెరపీ వైద్య సేవలు

- డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలోని పిల్లలకు స్క్రీనింగ్ చేసి అవసరమైన వైద్య సేవల కోసం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో ఉన్న ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌కు పంపించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్ కోరారు. సోమవారం నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆర్‌బిఎస్‌కే రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలందరిని స్క్రీనింగ్ చేసి జిల్లాలో గల డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌కి పంపించి వారికి చికిత్స అందించాలని, అదేవిధంగా డైక్ సెంటర్‌లో ఫిజియోథెరపిస్ట్ దంత వైద్య నిపుణులు, సైక్రియాట్రిస్ట్, సోషల్‌వర్కర్, వినికిడి సంబంధించిన నిపుణులు, పిల్లలందరికీ వైద్య సేవలు అందించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిఫరల్ అయిన కేసులు అన్నింటిని విధిగా సేవలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, గీత, శారద ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, డీఈఐ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షల నిర్వహణ అభినందనీయం

నవతెలంగాణ-మరిపెడ



ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మరిపెడ మండల తహశీల్దార్ డి.సైదులు అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ తహశీల్దార్ సైదులు, అతిథులుగా మెడికల్ ఆఫీసర్ గూగులోత్ రవి, ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సైదులు మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ కో- ఆర్డినేటర్ శివగంగ, ప్రగతి సేవాసమితి క్లస్టర్ కో-ఆర్డినేటర్ అయినాల పరశురాములు, మండల కో- ఆర్డినేటర్ జినక సువార్త, ఏరియా కో- ఆర్డినేటర్ బాషిపంగు వీరబాబు, తాళ్ళఊకల్ కో- ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్, మరిపెడ కో- ఆర్డినేటర్ వెంకటరమణ, గాలివారీగూడెం కో-ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరీ, అబ్బాయిపాలెం కో- ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి, ఎల్లంపేట కో- ఆర్డినేటర్ నలబోతు విజయ, గుండంరాజుపల్లి కో- ఆర్డినేటర్ బర్పటి సంధ్య, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది అర్చన, సోనమ్, ఫ్రాన్స్, దివ్య రిషాద్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వెన్నం

- డీసీసీ పదవీపై చర్చ

నవతెలంగాణ-మహబూబాబాద్

త్వరలో జరగనున్న టీపీసీసీ అధ్యక్ష ఎన్నిక, సర్పంచ్ ఎన్నికలు డీసీసీ అధ్యక్షుల నియామకాల నేపథ్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయంగా చర్చనీయాశమైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలో కీలక పాత్ర పోషించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి సీఎం వద్ద ప్రత్యేక గుర్తింపు ఉంది. శ్రీకాంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ఒక సంవత్సరం ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి జిల్లా వ్యాప్తంగా పలువురు ముఖ్య కార్యకర్తలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంలో కీలక పాత్ర పోషించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు, డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు కు తీవ్రంగా కృషి చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, టీపీసీసీ కార్యనిర్వాహ అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షుల నియామకాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ నెలకొంది. మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులుగా వెన్నం శ్రీకాంత్ రెడ్డిని నియమించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుంచి బలంగా వినిపిస్తుంది. ఈక్రమంలో మానుకోట జిల్లా రాజకీయ పరిస్థితులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్పులు చేర్పులపై చర్చించినట్లు సమాచారం. రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ప్రచార అస్త్రాలను చర్చించినట్లు సమాచారం. అలాగే మహబూబాబాద్ మండలంలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు .

పత్తి పంట సాగులో రైతులకు శిక్షణ

నవతెలంగాణ- కురవి



పత్తి సాగులో అధిక సాంద్రత, మెరుగైన యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కురవి మండలంలోని బలపాల, రాజోలు, లింగ్యా తండా రైతులకు బలపాల రైతు వేదిక నందు రైతు శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి.వీరన్న, కేవీకే మల్యాల ప్రిన్సిపాల్ కో-ఆర్డినేటర్ మాలతి శాస్త్రవేత్త కిషోర్‌లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ వీరన్న మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సాంద్రతలో తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు పెంచి ఒకేసారి పంట కోత కోసేలా పంట కాలాన్ని తగ్గించి అలాగే గులాబీ రంగు పురుగు బారినుండి తప్పించుకోవాలని రైతులకు సూచించారు. ఈసంధర్భంగా కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ సరైన సమయంలో మెపిక్వాట్ క్లోరైడ్ ను పిచికారి చేసినట్లయితే అధికంగా దిగుబడి సాధించ వచ్చని రైతులకు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల మాట్లాడుతూ రైతులు కోతల విషయంలో చాలా అవస్థ పడుతున్నారని ప్రభుత్వం కూడా ఈవిషయంపై దష్టి సారించారని తెలిపారు. రైతుల సేవలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతులతో మమేకం కావాలని కోరారు. ఈకార్యక్రమం లో వ్యవసాయ అధికారి నరసింహరావు, విస్తరణ అధికారి లయ, రైతులు అంబటి వెంకట నారాయణ, జవ్వ శ్రీనివాస్, లింగ్య నాయక్ బానోతు రమేష్, రైతులు పాల్గొన్నారు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలి..

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తా చూపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీశ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన ముఖాముఖి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని గ్రామస్తులు నమ్మవద్దన్నారు.భూమిలేని పేదలను గుర్తించి రైతు భరోసా అందిస్తుందన్నారు. కొత్త,పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పాలకుర్తి ప్రజలకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యానాయక్, రాపాక సత్యనారాయణ, తొర్రూర్ మండల్ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షునిగా హరిప్రసాద్ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్

సగర తాపీ మేస్త్రీ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో ఉన్న సంఘ కార్యాలయంలో సోమవారం సగర తాపీ మేస్త్రీ సంఘం డివిజన్ అధ్యక్ష పదవీకి ఎన్నికలు నిర్వహించారు. ఈఅధ్యక్ష పదవికి మార్క సాంబయ్య, సోమ హరిప్రసాద్‌లు పోటీ చేయగా సాంబయ్యపై హరిప్రసాద్ గెలుపొందారు. ఈసందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు హరిప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న, దుంపల సమ్మయ్య, గుంజి నరసింహులు పాల్గొన్నారు.

ఎన్ఎమ్ఎమ్ఎస్‌కు గుర్రం ప్రవీణ్ కుమార్ ఎంపిక

నవతెలంగాణ-ఇనుగుర్తి



నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్-2025 సంవత్సరానికి మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లోని కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి గుర్రం ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఏఏపీసీ చైర్మన్ కొట్టం చామంతి, యకమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి చదువును అందించడంతోపాటు, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తూ విద్యార్థులు విజయం సాధించేలా కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, ఇల్లెందుల నరేందర్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, రుద్రపాటి రాజయ్య, సట్ల రంగయ్య, దయాకర్, బలరాం, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్సనల్ పీఏ తుంబురు దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్దానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్‌లాల్‌ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కష్ట సుఖాల్లో తెలుసుకుంటూ సమస్యలను మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుక వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్‌రెడ్డి అయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, షంషాద్ బేగం, రామకృష్ణారావు, యాకుబ్ పాషా, బానోతు హాతీరాం నాయక్, బి.రవి, బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఎస్ స్కూల్స్‌పై అవగాహన

నవతెలంగాణ-బయ్యారం:



ఈఎంఆర్ఎస్ విద్యాలయాల్లో 2025 -26 సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా గూడూర్ ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ రమేష్ ఆదేశాల మేరకు బాధావత్ కవిత (టీజీటీ తెలుగు) సోమవారం బయ్యారం మండలంలోని ఎంపీపీఎస్, సీపీఎస్, జగ్గుతండా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ స్కూల్ యొక్క ప్రత్యేకతలను వివరించి అవగాహన కల్పించారు. పేద, మధ్య తరగతి పిల్లలకు ఈఎంఆర్ఎస్ స్కూల్స్, ఉచిత విద్య గురించి వివరించారు. పేద విద్యార్థులు ఈసువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఎంపీటీసి స్థానాల ఓటర్ల జాబితా వెల్లడి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 14ఎంపీటీసి స్థానాలకు సంబంధించి ఆయా ఎంపీటీసి స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సోమవారం మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెల్లడించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి బి. భద్రు మాట్లాడుతూ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఓటరు జాబితాను వెల్లడించాల్సిందిగా జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని 14ఎంపీటీసి స్థానాలకు సంబంధించి ఆయా ఎంపీటీసి స్థానాల వారీగా ఓటరు జాబితాను మండల ప్రజా పరిషత్ మంగపేట కార్యాలయంలో ప్రదర్శన కోసం ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి బి. భద్రు, మండల పంచాయతీ అధికారిణి ఎం.మమత, మండల ప్రజా పరిషత్ కార్యాలయం పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన, గ్రామపంచాయతీ స్వీపర్ మంతెన ముత్తయ్య భార్య నరసమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్నికాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ బెజ్జూర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతెన ముత్తయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎక్స్ ఎంపీటీసీ నారాయణ, మొక్కటి కోటేష్, కాలేశ్వరం వీరాచారి, దాయ వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, కాయితి లింగాచారి, సాంబశివరావు, రమేష్, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





తాడిచెర్లలో క్షుద్ర పూజల కలకలం..!

భయాందోళనలో ప్రజలు

నవ తెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్దమ్మ గుడి నుండి తోళ్లపాయ పంట పొలాలు వేళ్ల ప్రధానరహదారి బిసి కాలనీకి వెళ్లే మూడుదారుల (సుంకరి లస్మయ్య మామిడి తోట) దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి క్షుద్రపూజలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ఈ ఘటన స్థలంలో నిమ్మకాయలు, పసుపు, కుంకుమతో పాటు గొర్రె పిల్లను బలిచ్చిన ఆనవాళ్లు ఉండటంతో గ్రామ ప్రజలతో పాటు, ఆ రహదారి వెంట వెళ్లే బాటసారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ రహదరిలో క్షుద్ర పూజలు కోడిపిల్ల, నిమ్మకాయల, ఎర్ర, పచ్చ ముద్దలతో యథేచ్ఛగా సాగుతున్నాయని, కానీ యాటతో చేయడం ఇదే మొదటిసారని పలువురు చెబుతున్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాటారంకు చెందిన కొండపర్తి సమ్మయ్య పెద్దకర్మ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ భర్త, యువ నాయకులు జక్కు రాకేష్ పాల్గొని వారి కుంటుబాన్ని ఆదివారం రాత్రి పరామర్శించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, నాయకులు, కుటుంబసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.కాటారం మండల కేంద్రంలో గారెపల్లి తోటవాడలో గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన తోట సమ్మయ్య సంవత్సరిక కార్యక్రమంలో రాజేష్ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మండల నాయకులు గాలి సడవలి, డాక్టర్ సమ్మయ్య పాల్గొన్నారు.



గిరిజన సహకార సంఘం ఎన్నికలు

నవతెలంగాణ మహదేవపూర్

గిరిజన సహకార సంఘం పాలకమండలి ఎన్నికలు ఈ నెల 24న నిర్వహించనున్నట్టు గిరిజన ప్రాథమిక సహకార సంఘం ఎన్నికల అధికారి శైలజ సోమవారం పేర్కొన్నారు. మహదేవపూర్ గిరిజన సహకార సంఘం పరిధిలో ఐదు మంది డైరెక్టర్లు గాను జనరల్ ముగ్గురు, ఇద్దరు మహిళలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 13, 14, 15, తేదీల్లో నామినేషన్ సేకరణ ఉంటుందని మండల కేంద్రంలోని గిరిజన సహకార సంఘం కార్యాలయంలో నామినేషన్లు వేయనున్నట్టు తెలిపారు. నామినేషన్ల ఉప సంహరణ, అభ్యర్థులు, గుర్తుల ప్రకటన ఉంటుందన్నారు. ఈ నెల24న మాడ గెస్ట్‌హౌస్‌లో పోలింగ్ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అదే రోజు రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన వెలువడుతుందని తెలిపారు. ఓటు హక్కు గల సభ్యుల జాబితాను సంఘ సభ్యులు అందరూ పరిశీలించుకోవాలని సూచించారు. పాలకవర్గ సభ్యుల ఎన్నిక ప్రకటన తదుపరి రోజున ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని కుందనపల్లి గ్రామంలో 23ఏండ్ల క్రితం ప్రాథమిక ఉన్నత పాఠశాల 2001-2002వ ఏడో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ,అధ్యాపకులు, చిన్న నాటి స్నేహితులు అందరూ కలిసి సోమ వారం గెట్ టుగెదర్ కార్య క్రమాన్ని మాదుగుల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి అడిషనల్ జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్‌రావు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ గురువులను, ముఖ్య అతిథిని శాలువాలతో, షీల్డ్‌తో సత్కరించారు.

సుందర్‌రాజ్‌యాదవ్ నామినేషన్

పాల్గొన్న టేకుమట్ల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

నవతెలంగాణ-టేకుమట్ల

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ "యాదవ్ నల్గొండలో నామి నేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో టేకు మట్ల మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్ యాదవ్, భూపతి సంపత్ కుమార్, మందల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లిక్కర్‌రాణిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలి

లంబాడి న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయులారా లిక్కర్ రాణి ఏజెంట్ విద్యా వ్యాపారి కల్వకుంట్ల కవితను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని లంబాడి న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన లంబాడి న్యాయ వేదిక సమావేశం జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ మాట్లాడుతూ లిక్కర్ రాణి లిక్కర్ వ్యాపారంలో అక్రమంగా సంపాదించి ఇప్పుడు బీసీ యుద్ధమ్ పేరుతో తన ఏజెంట్లకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి కొత్త నాటకం వేస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికలలో లిక్కర్ రాణి తండ్రి అధికారం ఉన్నప్పుడు బీసీ ప్రజలను చిన్న చూపు చూసి 18 శాతం కుదించి మోసం చేశారు. ఒక వైపు లిక్కర్ వ్యాపారం చేస్తూనే మరోప్రక్క ఎమ్మెల్సీగా విద్యా వ్యాపారులను గెలిపించుకొని యూనివర్సిటీలు ఇప్పించి పేద ప్రజలకు విద్య అందకుండా చేశారన్నారు. ఇప్పుడు తన ఏజెంట్ ద్వారా మల్లయ్యను కొని వరంగల్ జిల్లా కేంద్రంలో భారీ పెట్టుబడి పెట్టి బీసీ సభను ఏర్పాటు చేశారని, ఎస్సీ ఎస్టీ బీసీ ఉపాధ్యాయులను కొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఏజెంట్ విద్యా వ్యాపారిని గెలిపించుకొని లిక్కర్ బదులు విద్యా వ్యాపారానికి తెర లేపుతున్నారని విమర్శించారు.

పండ్లతోటల సాగుదారులకు బోర్ బావులు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

మా తోట కార్యక్రమంలో భాగంగా పండ్లతోటలు సాగు చేస్తున్న రైతులకు బోర్ బావులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, అటవీ, మా తోట రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో నాబార్డు ఆధ్వర్యంలో మా తోట కార్యక్రమాన్ని చేపట్టి గిరిజన రైతులు పండ్లతోటలు సాగుచేస్తున్నారని తెలిపారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలు సంరక్షణకు నీటి సౌకర్యం కల్పించాల్సి ఉన్నందున ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు బోరు బావులు మంజూరు చేయాలని తెలిపారు. మండలంలో సుమారు 10 బోరుబావులు మంజూరు చేసినట్టు తెలిపారు. వాటిని వెంటనే వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, తహసీల్దార్ పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మల్లారెడ్డి

నవతెలంగాణ-ములుగు

నేటి సమాజంలో శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతికత అత్యంత ముఖ్యమైన నేపథ్యంలో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ స్థాయిలలో పరీక్షలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి కూడా శాస్త్రీయ విజ్ఞానాన్ని సాంకేతికతను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాటం మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ నేటి సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన సాంకేతికతను వినియోగించుకొని అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సైన్స్ టాలెంట్ టెస్ట్ అనేది విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతికతను వెలికి తీసేలా ఉన్నదని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరంను ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చల్వాయి ఉన్నత పాఠశాలకు చెందిన కారుణ్య, ద్వితీయ స్థానంలో నిలిచిన బండారుపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన రిత్విక్, తృతీయ స్థానంలో నిలిచిన వెంకటాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన హర్షతేజను నిర్వాహకులు, ముఖ్య అతిథులు అభినందించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు ప్రైజ్ మనీ అందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా కోశాధికారి బోడెబోయిన జయరాం, మండల బాధ్యులు ఆనంద్, శ్రవణ్ కుమార్, క్రాంతి కుమార్, గడ్డం శ్రీనివాస్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఇసుక పాలసీతో గిరిజన సొసైటీలకు గండి కొట్టొద్దు

ఆదివాసి ప్రజా సంఘాల జేఏసి మండల అధ్యక్షుడు ఆదినారాయణ

నవతెలంగాణ మంగపేట

నూతన ఇసుక పాలసీతో గిరిజనుల సొసైటీలకు గండి కొడితే యుద్ధం తప్పదని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఎసి) మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ హెచ్చరించారు. మంగపేట మండల కేంద్రంలోని జైపాల్‌సింగ్ ముండా సెంటర్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఎసి) మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విధానాన్ని తీసుకొచ్చి షెడ్యూల్ ప్రాంతంలోని ఖనిజ సంపద, సహజ సంపదను ఇసుక అక్రమంగా తరలించాలని చూస్తే ఆదివాసులుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల చట్టాలు, 1/59, 1/70, పెసా చట్టం, గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా నూతన సాండ్ పాలసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుందని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసులు, ఆదివాసి ప్రజాసంఘాలతో మరో యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఆదివాసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, గిరిజనుల అభివద్ధిని కోరితే గతంలో తెచ్చిన పాత ఇసుక పాలసీల లోడింగ్ రేటు నాలుగు వేల ఐదు వందల రూపాయలు, ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు ఐదు వందల రూపాయలు, డంపింగ్ ఒక ఎకరానికి ఎనభై వేల రూపాయలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర ఇసుక మేటల పేరుతో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన పర్మిషన్ రద్దు చేస్తూ 1957 మైనింగ్ యాక్ట్ ప్రకారం గిరిజనేతరుల దరఖాస్తులు, ఫిర్యాదులు తీసుకోవడం నిషేధం ఉన్నప్పటికీ గిరిజనుల సొసైటీలకు పర్మిషన్ ఇవ్వకుండా పక్కన పెట్టి, గిరిజనేతర రైజింగ్ కాంట్రాక్టర్ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తక్షణమే గిరిజనుల సొసైటీలకు పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు అన్నేబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, తోలేం నర్సింగరావు, కొమరం రవి తదితరులు పాల్గొన్నారు.



రెడ్ స్టార్ కుంగ్ ఫూ కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పురస్కారాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్‌పిహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఆదివారం నర్సంపేటలో జరిగిన జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ చోట కాన్ కరాటే ఆధ్వర్యంలో నిర్వహించిన కటా విభాగంలో ఎం అరుణ్ కుమార్ గోల్డ్ మెడల్, బి లవన్‌కుమార్ సిల్వర్ మెడల్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా సోమవారం ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రేగ కేశవరావు చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్లు, పురస్కారాలు బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల వలన శరీరం దారుఢ్యం పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని, జాతీయ భావం పెంపందుతుందని, మంచి క్రమశిక్షణ అలవర్తుందన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్లు మంకిడి సుధాకర్, గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబు, ఇన్చార్జి మాస్టర్ సమ్మయ్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కేశవరావు, ఉపాధ్యాయులు తోలెం లక్ష్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిజన్ కార్మికులకు యూనిఫాం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు సోమవారం యూనిఫాంలను కెటిపిపి యాజమాన్యం పంపిణీ చేసింది. విద్యుత్ సంస్థ కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న వారిని స్టాండింగ్ ఆర్డర్స్ ఆక్ట్ 1946, రూల్స్ 1953 టీజీఓఓ నెం. 217/2017 ద్వారా ఆర్టిజన్ కార్మికులు (కళాకారులు)గా ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో విలీనం చేసుకున్నారు. విద్యుత్ శాఖలో ఓఅండ్‌యం కార్మికులకు లాగే ఆర్టిజన్ కార్మికులకు యూనిఫాం క్లాత్ ఇవ్వాలని కోరగా ఎట్టకేలకు ఆరేండ్ల తర్వాత కెటిపిపిలోని ఆర్టిజన్ కార్మికులకు అందించినందుకు జెన్‌కో, కెటిపిపి యాజమాన్యంకు చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్‌కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టిజన్ కార్మికులకు వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆర్టిజన్ కార్మికులకు వసతి గృహాలు సినియార్టీ జాబితా చేసి పదోన్నతులు కల్పించి, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి ఏడాది సబ్బులు, సరుపులు, క్లాత్‌లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మామిండ్ల నాగరాజు, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, రమేష్, ధర్మారావు, షీరాజ్, రవిందర్ వేణు, రమేష్, రాజు, రాకేష్, నెల్సన్ మల్లయ్య, శ్యాం పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట ఎస్సీ కాలనీకి చెందిన గాంధెర్ల సమ్మక్కకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆ సమయంలో బాధితురాలు సమ్మక్క గ్రామంలోని ఓ రైతుకు పొలం పనుల కోసం కూలీకి వెళ్లింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సమ్మక్క పొలం నుండి ఇంటి వద్దకు వచ్చేసరికే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో ఇంట్లోని 20వేల రూపాయల నగదుతో పాటు బీరువా, టీవీ, మంచాలు, ఇతర వంట సామాన్లు, ఫ్యాన్లు, బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇంటితో పాటు ఇంట్లోని విలువైన సామానులు, వస్తువులు కాలిపోవడంతో సుమారు రూ.2లక్షలు నష్టం వాటిల్లినట్లు గాంధెర్ల సమ్మక్క రోధిస్తూ తెలిపింది. ఇల్లు కాలిపోవడంతో తమ కుటుంబానికి నిలువ నీడ లేకుండా పోయిందని, ప్రభుత్వం, అధికారులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని సమ్మక్క ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





చిన్నారికి ఎమ్మెల్యే జీఎస్సార్ ఆశీర్వాదం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రమేష్ కూతురి ఫల పుష్పాలంకరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ నాయ కులతో కలిసి పాల్గొని ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా మండల నాయ కులు యువజన కాంగ్రెస్ నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం

ఆచూకీ కోసం ఫారెస్టు అధికారుల గాలింపు చర్యలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్-కాటారం మధ్యలో నస్రుపల్లి అటవీ ప్రాంతంలో గూడూరు, దామరకుంట, అన్నారం, కుదురుపల్లి, మహాదేవపూర్ అటవీ ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్నట్టు సమాచారం రావడంతో మహదేవపూర్, కాటారం రేంజి ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పెద్దపులి కోసం సోమవారం గాలింపు చర్యలు చేపట్టినట్టు మహాదేవపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి తెలిపారు. పూర్తి సమాచారం లేదని, అయినప్పటికీ తమ సిబ్బంది అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.



మొబైల్ ఫోన్లు పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలి

డీఎస్పీ సంపత్‌రావు

13 సెల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మొబైల్ ఫోన్లు పోగొట్టుకుంటే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్‌కుమార్ బాధితులకు సూచించారు. సోమవారం భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల కాలంలో పోగొట్టుకున్న 13సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్ రావు,సిఐ నరేష్ కుమార్‌లు మాట్లాడారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-టేకుమట్ల

జాతీయస్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన నేషనల్ మెన్స్ మెరిట్ స్కాలర్‌షిప్-2025 అర్హత పరీక్షలో మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ వెంకట్రావుపల్లికి చెందిన ఏకు యశ్వంత్ మండలం నుంచి ఏకైక విద్యార్థిగా ఎంపిక కాబడి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతియేటా రూ.12000 నగదు పారితోషికానికి అర్హత సాధించాడు. జాతీయస్థాయి అర్హత పరీక్షకు ఎంపికైన విద్యార్థి ఏకు యశ్వంత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి అభినందించారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ మహదేవపూర్

కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆలయ అర్చకులు కృష్ణమోహన్‌శర్మ తండ్రి శ్రీరాంబట్ల సత్యనారాయణ, కాటారం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె సబ్దార్ నారమల్ల కిష్టయ్య, కదారి దుర్గయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం రాత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాటారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని..

మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలం విలాసార మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు అయిన తర్వాత సీనియర్ పార్టీ నాయకులను పక్కకు పెట్టి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నప్పటికీ మమ్ములను కాదని, కొత్తగా వచ్చిన వారికి కార్లలో తిరిగే వారికి ప్రాధాన్యత ఇచ్చి తమను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు తాగి, వీడియో తీసి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. వెంటనే కుటుంబ సభ్యులు కాటారం ప్రైవేట్ హాస్పిటల్ తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు.





అంధకారంలో ఆది ముక్తేశ్వర ఆలయం

-పట్టించు కొన్ని ఆలయం అధికారులు

నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన ఆది ముక్తీశ్వరస్వామి అంధకారంలో ఉంది. మహా కుంభమే అభిషేకమై ఒక రోజుకు కూడా కాకముందే అది ముక్తీశ్వరస్వామి ఆలయం వద్ద లైట్లు లేకుండా అంధకారంలో ఉంది. అది ముక్తేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయినా ఆలయ అధికారులు ఆలయంని పట్టించుకోవడం లేదని పలు విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. అయినా కానీ ఆలయ అధికారులు ఆలయం వైపు చూడకుంటే... ఆలయాన్ని పట్టించుకునేది ఎవరని వాపోతున్నారు. కనీసం ఇంత పెద్ద ఆలయం అయినా ఒక లైట్ కూడా లేదు రాత్రి సమయంలో, ఇకనైనా ఆలయ అధికారులు పట్టించుకోని లైట్లు పెట్టించగలరని భక్తులు కోరుతున్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- ఏఐసీసీటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్
- ముగిసిన రాష్ట్ర మొదటి మహాసభలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనంగా రూ. 26వేలు చెల్లించాలని ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (ఏఐసీసీటీయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి వి.శంకర్ డిమాండ్ చేశారు. నగరంలోని పోచమ్మ మైదాన్‌లో అక్కెనపల్లి యాదగిరి, గుమ్మడిరాజుల సాంబయ్య, కాజా మొహినుద్దీన్ అధ్యక్షతన గత రెండు రోజులుగా జరుగుతున్న ఏఐసీసీటీయూ మొదటి మహాసభలు సోమవారంతో ముగిశాయి. మొదట ఏఐసీసీటీయూ రాష్ట్ర ఇంచార్జి రొయ్యల రాజు గత కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈమహాసభలో ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరిని ఐక్యం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి కోసం పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి, రాష్ట్ర నాయకుడు రమేష్ రాజా ప్రసంగించారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం రాబోయే కాలంలో కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షునిగా వరంగల్ నగరానికి చెందిన అక్కెనపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా రొయ్యల రాజు, ఉపాధ్యక్షులుగా గుమ్మడిరాజుల సాంబయ్య, కాజా మోహినుద్దీన్ సహాయ కార్యదర్శిగా మహంకాళి శ్రీనివాస్, కోశాధికారిగా చిలుక రాజేంద్రప్రసాద్‌లతోపాటు 15మందిని వర్కింగ్ కమిటీ సభ్యులుగా, 45 మందిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి రిషి ఎంపిక..

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలకు మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థి బండారి రిషి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. ఈ సందర్భంగా జయ మాట్లాడుతూ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల 12 నుంచి16 తేదీ వరకు మహారాష్ట్రలో జరుగుతాయన్నారు.అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి రిషి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను ఉపాధ్యాయులు ఎస్.సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సీహెచ్ మాధవి, మొగిలి, సుందర్,మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.

నిరసన తెలపడం సిగ్గుచేటు.

నవతెలంగాణ-చెన్నారావుపేట

బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో నిరసన తెలపడం సిగ్గుచేటని, పదేండ్ల లో ఎంత అభివృద్ధి చేశారో బీఆర్ఎస్ నాయకులు చర్చకు రావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేస్తుందన్నారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌ది కాదా, బీఆర్ఎస్ నాయకులకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు నిర్ణయం పట్ల హర్షం..

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకై అసెంబ్లీలో చర్చించి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటి తరపున హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీల వర్గీకరణ పారదర్శకంగా జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భగా వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మాట్లాడారు, దేశంలోనే తొలిసారిగా సుప్రీం కోర్ట్ ధర్మాసనం నిర్ణయానికి అనుకూలంగా దళితులకు సామాజిక న్యాయం జరగాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఎబీసీలుగా నిర్ణయిస్తూ అసెంబ్లీ ఏక్రీవంగా నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి పక్ష పార్టీలకు కూడా కృతజ్ఞతలు చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వనర్ తాటికాయల వివేకానంద జిల్లా కో-కన్వీనర్ జంగిలి భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు మామిళ్ళ చెన్నయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజును కలిసిన డివిజన్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా డివిజన్ నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు రాజేందర్‌ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ అడుప మహేష్ నాయకులు పులిచేరు రాధాకృష్ణ, పస్తం శంకర్, కడెం కుమార్, త్రికోవెల శ్రీను, గొలుసుల సంతోష్, మచ్చర్ల స్టాలిన్, కోగిల సుధాకర్, దస్రు నాయక్‌లు పాల్గొన్నారు.

చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించాలి...

నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పై ధర్నా.

నవతెలంగాణ-చెన్నారావుపేట

మా ఊరు పాత మగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలం లోనే కొనసాగించాలని సోమవారం నర్సంపేట - నెక్కొండ ప్రధాన రహదారి పై ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వం మా గ్రామాన్ని నర్సంపేట మండలంలో విలీనం చేశారు. గతంలో మా గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కలపాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం రానున్న స్థానిక ఎన్నికల్లో మా యొక్క గ్రామాన్ని గురజాల గ్రామంలో ఎంపీటీసీకి కలపడం జరిగింది. చెన్నారావుపేట గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేసి మాగ్రామాన్ని చెన్నారావుపేటలో కలపాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల సదయ్య, ఆకుల మనోహరస్వామి, బీఆర్ ఎస్ అధ్యక్షులు సయ్యద్ బషీర్, ఉపాధ్యక్షులు పోలేపల్లి రమేష్, మాజీ అధ్యక్షులు నాంపల్లి మల్లయ్య, పఠాన్ వలి, పఠాన్, నాగులు, సుంకరి సాంబయ్య, సుంకరి శ్రీధర్, షైక్ యాకుబ్, వేములపల్లి కొమురమ్మ మంచిక వసంత, సిద్ధ లక్ష్మి, కలవచర్ల సుభద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.



వినతులను తక్షణమే పరిష్కరించాలి

బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజల వినతులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కా రం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధి కారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 75 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సీఎంహెచ్ఓ డాక్టర్‌రాజారెడ్డి, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్‌ఛార్జ్ సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

ఆహార భద్రత నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయి అడ్వైజరి కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఆహార పదా ర్థాలతో వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భద్రత నిబంధనల గురించి ప్రజలు, వ్యా పారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ కృష్ణమూర్తి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, డీఎస్ డీవో కిష్టయ్య జిల్లా పరిశ్రమల అధికారి సాలమాన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

కులగణన, వర్గీకరణ ఆమోదం ఆనందకేల..

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుక పోవాలే.

స్థానిక సంస్థ ఎన్నికల్లో ధంకా మోగించాలె.

ఎమ్మెల్యే రేవూరి క్రుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ-సంగెం.



దశాబ్దాల కాలంగా వెనకబడిన వర్గాల పోరాటం కులగణన, మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన ఈఆనంద సమయాల్లో, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో డంకా భజాయించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డిలు అన్నారు.సోమవారం గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ రోడ్డులోని ఎస్ఎస్‌గార్డెన్ లో సంగెం, గీసుగొండ మండలాలు, వరంగల్ 15, 16, 17 డివిజన్‌ల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెటుకుందని, తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సహసోపేతమైనదని అభివర్ణించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాసచారి, ప్రధానకార్యదర్శి సౌజన్య, నియోజ కవర్గ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, చాడ కొము రారెడ్డి, మండలాల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, చొల్లేటి మాధవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్‌లు అచ్చ నాగరాజు, నరసింహనాయక్, రుద్ర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే హవా...
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-రాయపర్తి



ఆరు నెలల్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలు అమలు చేస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పతనం కావడం తథ్యం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని10 సంవత్సరాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సరం గడవకముందే రాష్ట్ర అభివృద్ధిని పది సంవత్సరాలు వెనక్కి నెట్టేసిందని దుయ్యబట్టారు. పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. డబ్బు అందరికీ ఉంటుందని సేవ చేసే గుణం కొందరికి ఉంటుందని అందులో మన మండల మహానుభావుడు ఉండడం సంతోషకరమన్నారు.

ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటా..

ప్రజానీకానికి సేవ చేయడం ఎంత ముఖ్యమో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండడం అంతే ముఖ్యమని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజానీకానికి సేవ చేయడం నా జన్మ హక్కుగా భావిస్తున్నానని తెలిపారు. మండల ప్రజలు సైతం చూపెడుతున్న ఆదరాభిమానాలు ఎనలేని సంతృప్తినిస్తున్నాయని ఉపోద్ఘాటించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో ఒక సైనికుడిగా పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్, పీఏసీఎస్ చైర్మన్‌లు రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారె నర్సయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి, పరుపాటి పరామర్శ..

మండలంలోని బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం పరామర్శించారు. మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుడెల్లి వెంకన్న, ఊకల్ గ్రామానికి చెందిన నాయకుడు పార్టీ నాయకులు లెక్కల మాధవ రెడ్డిలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాలకు నివాళు లర్పించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి మొరిపిరాల గ్రామానికి చెందిన మండల రైతు కమిటీ అధ్యక్షుడు పారుపల్లి సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా అతనిని పరామర్శించారు. వారితోపాటు మండల ముఖ్య నాయకులు ఉన్నారు.

మినీ మేడారానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని వట్టి వాగు వద్ద జరగనున్న సమ్మక్క- సారలమ్మ మినీ జాతరకు ఏర్పాట్లను జాతర కమిటీ నిర్వాహకులు పూజార్ల కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు. దామర వంచ శివారు నేషనల్ హైవే రోడ్డు పక్కన సమ్మక్క సారలమ్మ మినీ జాతర ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల మధ్య జరిగే జాతరకు భక్తులు అధిక మొత్తంలో అవకాశాలున్నందున పలు ఏర్పాట్లను చేస్తున్నారు.

మినీ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ క్రాంతి కుమార్

మండలంలోని వట్టి వాగు జాతర నిర్వాణ ఏర్పాట్లను సీఐ సూర్య ప్రకాష్ , ఎస్ఐ గిరిధర్ రెడ్డిలు పరిశీలించారు. నేషనల్ హైవే రోడ్డుపైన వాహనాలు ఆగకుండా, జాతరకు వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. జాతర ప్రాంగణాన్ని మొత్తం పరిశీలించారు,

మృతుని కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ చీదురు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం దశదిన కార్యక్రమానికి పర్వతగిరి సొసైటీ చైర్మెన్ ఎం.మనోజ్ కుమార్ హాజరై మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, మాజీ సర్పంచ్ బోట్ల కిష్టయ్య బోట్ల మధు, చీదురు తిరుపతి, ధారావత్ రవీందర్, మూడ్ రవీందర్, డీసీసీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హరి, పీఏసీఎస్ సీఈఓ సురేష్, ఎస్ ఎ.సంపత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని గ్రామపంచాయతీలో రైతు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చినటువంటి అన్ని హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమలో రైతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం సోమవారం పలు గ్రామాల్లో, మండల కేంద్రంలో భారత రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నెక్కొండ, చంద్రుగొండ, సాయిరెడ్డి పల్లె, అలంకానిపేట, ముదిగొండ, దీక్షగుంట్ల తదితర గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి మోస పూరిత వాగ్దానాలపై నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చేయలేదని, రైతు బంధు పథకాన్ని తుంగలో తొక్కిందని, రైతులకు పడాల్సిన బోనస్ డబ్బులు క్వింటాకు రూ.500 బోనస్ లేదన్నారు. రైతు వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు రమేష్ యాదవ్, రవీందర్‌రెడ్డి , వీరభద్రయ్య, భిక్షపతి, సాంబయ్య, మెడిద శ్రావణ్, మాదాసు రవి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో..షార్ట్ సర్క్యూట్..

తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద యూనియన్ బ్యాంక్ విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. మంగళవారం ఉదయం మీటర్ షార్ట్ సర్క్యూట్ అయ్యాయి. కేబుల్ మొత్తం ఖాళీ మంటలు రాగా అప్రమత్త మైన బ్యాంక్ సిబ్బంది బయట నుండి మంటలు లోపలికి చేరకుండా జాగ్రత్త పడ్డారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.


యాకాంబ్రానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన గుడ్ల యాకాంబ్రం కొద్ది కాలంగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం హనుమకొండ ఏకశిలా (మాక్స్ కేర్) ఆస్పత్రి లో చికిత్స పొందుతుండగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఆస్పత్రి వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి హితకారిణి సేవా సంఘం చేయూత


నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన దొరగొల్ల చిన్న రాములు మరణించగా సోమవారం నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింతనెక్కొండ బ్రాంచి అధ్యక్షులు గటిక మల్లయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఆయనతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 19 మంది విద్యార్థులు నర్సంపేటలోని ఎంఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన శోకతాన్ జపాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కరాటే పోటీలలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందారు. ఈసందర్భంగా విద్యార్థినులను పీడీ స్రవంతి, పీఈ టీ మమతలను కళాశాల ప్రిన్సిపల్ పి.అపర్ణ అధ్యాపక బృందం అభినందించారు.

మహబూబాబాద్

సేవాలాల్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15న నిర్వహించాలి

- డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15వ తేదీన రాష్ట్రమంతటా ఒకేసారి ప్రభుత్వం ద్వారా నిర్వహించాలని డాక్టర్ బానోతు నెహ్రూరాథోడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజానికి చేసిన సేవకు గుర్తింపుగా గోర్ జాతి విద్యార్థులు, ఉద్యోగులు జయంతి వేడుకల్లో భాగస్వాములు కావడానికి వీలుగా ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలన్నారు. ఆవిధంగా గోర్ బంజారా యువతను సన్మార్గంలో నడిపించడమే కాకుండా వారి మేధాశక్తి, శారీరక శక్తిని వారి జాతి అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి కూడా ఉపయోగ పడే విధంగా వారిని తీర్చిదిద్దేలా ప్రభుత్వాలు కృషి చేయాలని నెహ్రూ రాథోడ్ కోరారు .

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు అయినా ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో తొర్రూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీనివాస్, గ్రామ పార్టీ ఇన్‌ఛార్జ్ మహంకాళి భూపతి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మొగిలి మల్లేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గోసంగి భాస్కర్, మాజీ సర్పంచ్ పల్లె నరసయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అవుల ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గం

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

ఆధ్యాత్మిక చింతనతో సమాజం సన్మార్గంలో నడుస్తుందని జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ 20వ వార్షికోత్సవంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి.గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వార్షికోత్సవంలో భాగంగా చీరాలకు చెందిన ప్రణవానంద స్వామి, కోరుట్లకు చెందిన జగదీశ్వర్ ఆనందగిరి స్వామి, సూర్య ప్రకాశానంద స్వామి, ప్రశాంత నందగిరి స్వామిలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వరరాజు, బోయిన రవీందర్, చిత్తలూరి సతీష్, పటోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ అభిమాన సంఘం అడహక్ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-తొర్రూరు

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని సోమవారం డివిజన్ కేంద్రంలోని పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అడహక్ కమిటీ కన్వీనర్‌గా పేర్ల జంపన్న, కో-కన్వీనర్లుగా ధరావతు భీమానాయక్, సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్, రామగిరి మురళీధర్, మంగళపెల్లి ఆశయ్య, వి.రమేష్, పల్లె ఏకాంతం, కొయ్యడ సాంబశివగౌడ్, గౌరవ సలహాదారులుగా దొనికెన కుమారస్వామి, పోతురాజు యాకేందర్, తుర్పాటి చిన్న అంజయ్య, ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, అనుమాండ్ల ప్రదీప రెడ్డి,పేర్ల ఉప్పలయ్య, భాస్కర్,కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య, పస్తం ఉప్పలయ్య, పేర్ల సమ్మయ్య, గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తుందన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన మాడల్‌స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పర్యటన చేసిన మోడల్ స్కూల్ విద్యార్థులు.. వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రవళిక ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీహెచ్ ఈఓ భిక్షపతి విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 6 పడకలకు ఇంజక్షన్లు, డెలివరీగది, ఆపరేషన్ గదులను విద్యార్థులకు వాటి యొక్క ప్రత్యేకతలను ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరించారు. టెటనస్, ధనర్వాతం గురించి ఏఎన్ఎం కవిత వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సురేష్, కవిత, హరిత, సంధ్య, ఉపాధ్యాయులు ప్రవళిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో దొంగల బీభత్సం..

నవతెలంగాణ-మరిపెడ

దొంగలు బీభత్సంాసృష్టించారు. వేర్వేరుగా జరిగిన రెండు దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న షాపుల్లో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఆయా షాపు బాధితుల కథనం ప్రకారం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మండల కేంద్రంలోని నాగార్జున ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపు వెనుకాల నుంచి ఐదు ధర్వాజలకు సంబంధించి తలుపులను ధ్వంసం చేసి స్టోర్ రూంలోకి వచ్చారు. ముందుగా సీసీ కెమెరా హార్డ్ డిస్క్ తీసుకొని, వైర్లను ధ్వంసం చేశారు. లాకర్‌లో ఉన్న రూ.20,566 నగదుతో పాటు ఇండోఫిల్ కంపెనీకి చెందిన అలాక్టో అనే రసాయన మందుల బాక్స్‌ను ఎత్తుకెళ్లారు. అదేవిధంగా లక్ష్మి దినేష్ ఎంటర్ ప్రైజెస్ కిరాణంషాపులో కూడా వెనుకాల నుంచి తలుపులు పగల గొట్టారు. షాపు కౌంటర్‌లో ఉన్న రూ.10 నగదును ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న మరిపెడ ఏఎస్సై హన్మంతు సిబ్బందితో వచ్చి ఆయా షాపుల్లో విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలో వరస దొంగతనాలు చోటు చేసుకోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమై సుమారు రూ.మూడు లక్షల 50 వేల నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. గ్రామంలోని ధర్మ తండాకు చెందిన బానోతు రామక్క పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా మంటలు వచ్చి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. వారు గృహ నిర్మాణం కోసం నిల్వ ఉంచిన రూ.లక్ష నగదు, పలు గృహ నిర్మాణానికి సంబంధించిన పలు ఖరీదు గల వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి సమాచారం తెలుసుకున్న ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన వివరాలు నమోదు చేసుకున్నారు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.